PRABHATA SURYA
ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 శనివారం 9 ఆగస్టు 2025 సంపుటి: 01, సంచిక : 92
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

## 'యూనివర్శల్ లైసెన్స్' పొందిన ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్

స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటివరకు ఈ విభాగంలో ఉన్న ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్(ఏయూఎస్ఎఫ్బీ) ఇకపై పూర్తిస్థాయిలో వాణిజ్య బ్యాంకుగా మారనుంది. దీనికి సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్బీఐ) ఏయూఎస్ఎఫ్బీకి యూనివర్శల్ లైసెన్స్ మంజూర్ చేసింది. దీంతో గత దశాబ్ద కాలంలోనే తొలిసారి ఈ లైసెన్స్ పొందిన బ్యాంకుగా నిలిచింది. దేశంలో పనిచేస్తున్న 11 చిన్న ఫైనాన్స్ బ్యాంకులలో అతిపెద్దదైన ఏయూ బ్యాంక్ గురువారం 'సూత్రప్రాయంగా' ఆమోదం పొందింది. ఇది బ్యాంకు ప్రయాణంలో ఒక మైలురాయిగా ఉండనుంది. దీనివల్ల దేశంలోని ఇతర చిన్న బ్యాంకులు కూడా పెద్ద బ్యాంకులుగా మారడానికి


# టీజీఎస్ఆర్టీసీ సూపర్ ప్లాన్

- వృద్ధులకు టికెట్పై రాయితీ
- వృద్ధులకు ఆర్టీసీ టికెట్లపై రాయితీ యోచనలో ఉన్న ఆర్టీసీ
- సంబంధిత మంత్రికి మౌఖిక ప్రతిపాదన
- టికెట్ రాయితీ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం తమకు తిరిగి చెల్లించేలా ప్రతిపాదనను సిద్ధం చేసినట్లు సమాచారం.




సూర్య హైదరాబాద్

బస్సు ప్రయాణికుల్లో వృద్ధులకు టికెట్పై రాయితీ కల్పించేందుకు ఆర్టీసీలో చర్చ జరుగుతోంది. సంస్థ బస్సుల్లో ప్రయాణిస్తే వృద్ధులకు రాయితీ ఇచ్చే పథకాలు పొరుగు రాష్ట్రాల్లో ఇప్పటికే అమల్లో ఉంది. దీనిపై టీజీఎస్ ఆర్టీసీ తన ప్రతిపాదనను ప్రభుత్వం దృష్టికి మౌఖికంగా తీసుకెళ్లినట్లు సమాచారం. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ను త్వరలోనే - మిగతా 2లో



## నిర్ణీత ప్రక్రియ ప్రకారమే రక్షణ కొనుగోళ్లు

- అమెరికా నుంచి ఆయుధ కొనుగోళ్ల నిలిపివేత వార్తలపై కేంద్రం క్లారిటీ
- రష్యా నుంచి చమురు కొనుగోలుపై భారత్పై ట్రంప్ ప్రభుత్వం అధిక సుంకాలు
- అమెరికాతో ఆయుధ కొనుగోళ్లు ఆగిపోయాయన్న వార్తలను ఖండించిన కేంద్రం
- వదంతులు అవాస్తవం, కల్పితమన్న రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు

3

# కమీషన్ల కోసమే కాళేశ్వరం

- గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయింది
- కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలందరూ.. అసహ్యించుకుంటున్నారు
- గత ప్రభుత్వం పదేళ్ల పాటు ఎవరికీ రేషన్ కార్డులు ఇవ్వలేదు
- "పార్టీలకు అతీతంగా పేదవాడైతే చాలు.. ఇళ్లు ఇవ్వాలని అధికారులకు చెప్పాం
- పేదల ముఖంలో నవ్వు చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



సూర్య హైదరాబాద్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ను కమీషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం - మిగతా 2లో

# ఎస్ఐఆర్ ఒక వ్యవస్థీకృత చోరీ



- ఇందుకోసం బీజేపీతో ఈసీ కుమ్మక్కవుతోంది
- ఎలక్షన్ కమిషన్పై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు
- ఓట్ల దొంగతనం కోసం బీజేపీతో కలిసి ఈసీ కమ్ముక్కు అయ్యింది
- 'మేము ఈసీ చేస్తున్న చోరీని పట్టుకున్నాము
- అది తెలుసు కాబట్టే ఈసీ బిహార్లో ఎస్ఐఆర్ను తీసుకువచ్చింది'

3



# ట్రంప్కు మరో షాక్

## పుతిన్కు మోదీ ఆహ్వానం

- అమెరికా సుంకాల వేళ కీలక చర్చలు
- తాజా పరిణామాలపై ఇరువురు నాయకులు చర్చ
- రష్యాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయం
- ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతిపై సమీక్ష
- 23వ భారత-రష్యా వార్షిక సదస్సుకు హాజరుకావాలని మోదీ ఆహ్వానం
- ఈ ఏడాది చివర్లో భారత్లో పర్యటించనున్న పుతిన్
- ఉక్రెయిన్తో సంబంధాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పుతిన్కు విన్నపం

3లో

# వరద సమస్యకు శాశ్వత పరిష్కారం

- ప్రతీ వరద నీటి బొట్టు మూసీలోకి చేరేలా ప్రణాళిక సిద్ధం చేయండి
- ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ లోని వరదనీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలి
- హైదరాబాద్ నగరంలోని వరదనీరు మూసీని చేరేలా ప్రణాళికలు సిద్ధం చేయండి
- ప్రతీ చెరువు, నాలాలు, ఇతర కాలువలను మూసీకి అనుసంధానం చేయండి



సూర్య హైదరాబాద్

నగరంలో వర్షాలతో తలెత్తే ఇబ్బందులకు, వరర సమస్య పరిష్కారంపై శుక్రవారం సీఎం రేవంత్రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇందుకు సంబంధించిన అన్ని విభాగాల అధికారుల అభిప్రాయాలను సీఎం రేవంత్ తీసుకున్నారు. నిన్న (గురువారం, ఆగస్టు 7వ తేదీ) రాత్రి కురిసిన వర్షానికి హైదరాబాద్ నగరం అతలాకుతలమైన పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరదనీటి ప్రవాహానికి అడ్డంకులు ఉండటమే నగరంలో ఈ దుస్థితి తలెత్తుతోందన్న అధికారులు స్పష్టం చేశారు. దీనిలో భాగంగా అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం రేవంత్.. ' ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ లోని వరదనీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలి. - మిగతా 2లో



# వరదల నియంత్రణకు బృహత్తర ప్రణాళిక

## ఓఆర్ఆర్ వరకు నీటి వనరుల జియో ట్యాగింగ్
## జీహెచ్ఎంసీని అనుమతిస్తూ పురపాలకశాఖ ఉత్తర్వు

సూర్య హైదరాబాద్

భారీ వర్షాలు కురిసినా హైదరాబాద్లో వరద సమస్యలు తలెత్తకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర పురపాలక శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఓఆర్ఆర్ లోపల ఉన్న ప్రాంతాలను కలిపి వరద నీటి వ్యవస్థ బృహత్తర ప్రణాళికను రూపొందించాలన్న జీహెచ్ఎంసీ ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వెంటనే కన్సల్టెన్సీని నియమించి, అధ్యయనానికి చర్యలు తీసుకోవాలని గురువారం పురపాలక శాఖ కార్యదర్శి కె.ఇలంబర్తి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రానికి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక - మిగతా 2లో

# నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలు

- అవసరమైన అనుమతులపై త్వరలో సీఎం రేవంత్రెడ్డి భేటీ
- ఎస్ఎల్బీసీ సొరంగం పనులు త్వరగా ప్రారంభించాలి
- ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మీ పనికే నిలిచిపోవడం దురదృష్టకరం
- ఎస్ఎల్బీసీ పూర్తి కానందున ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు ఖర్చవుతోంది



సూర్య హైదరాబాద్

ఎస్ఎల్బీసీ సొరంగం పనులు త్వరగా ప్రారంభించాలని అధికారులను రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి ఆదేశించారు. అవసరమైన అనుమతులపై త్వరలో సీఎం రేవంత్రెడ్డి భేటీ నిర్వహిస్తారని చెప్పారు. శుక్రవారం నీటిపారుదశాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మూడు దశాబ్దాల - మిగతా 2లో

## మతం దాచి పెళ్లి చేసుకుంటే ఇకపై చెల్లదు

- 10ఏళ్ల జైలు శిక్ష- ప్రభుత్వం కీలక నిర్ణయం
- మత మార్పిళ్లపై ప్రభుత్వం కీలక నిర్ణయం
- చట్ట వ్యతిరేక మత మార్పిడి 1-5 ఏళ్ల జైలు శిక్ష, సుమారు రూ. లక్ష జరిమానా
- మతాన్ని దాచిపెట్టి వివాహం 3-10 ఏళ్ల జైలు శిక్ష, రూ. 3 లక్షల జరిమానా, వివాహం చట్టరీత్యా చెల్లదు

4లో





# ఆధారాలు చూపించు.. లేదంటే క్షమాపణ చెప్పు

- బండి సంజయ్ పై కేటీఆర్ ఫైర్
- ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై బండి సంజయ్పై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- 48 గంటల్లోగా క్షమాపణ చెప్పాలని గట్టిగా డిమాండ్
- లేకపోతే పరువునష్టం దావా వేస్తానని తీవ్ర హెచ్చరిక
- త్వరలోనే లీగల్ నోటీసులు పంపుతామని వెల్లడి
- బండికి కనీస పరిజ్ఞానం కూడా లేదంటూ ఘాటు విమర్శలు

2లో

# వరదల నియంత్రణకు బృహత్తర ప్రణాళిక



-మొదటిపేజీ తరువాయి

కేంద్రమైన తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ ప్రాంతానికి భవిష్యత్తులో వరద సమస్యలు తలెత్తకుండా గొలుసుకట్టు చెరువులు, నాలాలను అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకతను ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. లేదంటే వర్షాకాలంలో నగర వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. కరెంట్ షాక్ మృతులు పెరిగే అవకాశముందని తెలిపారు.

**శివారు ప్రాంతాలు కూడా కలిపి**

ఇప్పటివరకు జీహెచ్ఎంసీ పరిధిలోని నాలాలపైనే సర్వేలు జరిగాయి. ఆ నివేదికలు కాగితాల వరకే ఉన్నాయి. శివారు ప్రాంతాల్లోని వరద నీటి వ్యవస్థకు ఎలాంటి ప్లాన్స్ లేవు. ఇప్పుడు జీహెచ్ఎంసీ పరిధితో పాటు శివారులోని ప్రాంతాలన్నింటినీ కలిపి ఓఆర్ఆర్ పరిధి మొత్తానికి డిజిటల్ సర్వే చేయనున్నారు. సర్వే ఆఫ్ ఇండియా, గూగుల్ పటాల ఆధారంగా కొన్ని దశాబ్దాల వెనక్కి వెళ్లి నాలాలు, చెరువులను గుర్తిస్తారు. వాటిని క్షేత్రస్థాయిలో సర్వే చేస్తారు. నాలాలు, చెరువుల హద్దులను అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా జియో ట్యాగ్ చేస్తారు. భవిష్యత్తులో వరద నియంత్రణతో పాటు జలవనరుల ఆక్రమణలు జరగకుండా అధ్యయనం ఉపయోగపడుతుందని ఇంజినీర్లు వివరిస్తున్నారు. ఒకవేళ ఆక్రమణలు చేసినా సులభంగా తెలిసిపోతుందన్నారు. ఆక్రమణ తగ్గించే అవకాశం ఉందన్నారు.

**ఉత్తర్వుల్లో ముఖ్యమైంది**

హిమాయత్‌సాగర్, గండిపేట జలాశయాలు, హుస్సేన్‌సాగర్ పరీవాహక ప్రాంతాలు, వాటికి అనుసంధానమైన చెరువులు, వరద నాలాలు, మూసీ నదిని సమగ్రంగా అధ్యయనం చేసి, కాంటూర్ స్థాయిల ఆధారంగా ప్రవాహ వ్యవస్థను అభివృద్ధి చేయాలని ఉత్తర్వులో వివరించారు, నాలాల ప్రస్తుత పరిస్థితి, ఆయా ప్రాంతాల్లోని పరిస్థితులకు తగ్గట్టుగా వాటిని ఏ మేర విస్తరించాలి, చెరువులను బలోపేతం చేయడం వంటి పలు అంశాలను జీహెచ్?ఎంసీ కార్యదర్శి ఇలంబర్తి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నాలుగు ప్రధాన లక్ష్యాలు

1. వరద నివారణ : వరద ప్రవాహ స్థాయి అధికంగా ఉండే ప్రాంతాలు, అక్కడి నాలాలను అర్థం చేసుకుంటూ జనావాసాలను ముంపు నుంచి రక్షించే మార్గాలను గుర్తిస్తారు.
2. నీటి నాణ్యతకు రక్షణ : వరద కాలువల్లో కలుస్తున్న కాలుష్య జలాలను గుర్తించి, బాధ్యులపై చర్యలకు, కాలుష్య కట్టడికి బృహత్తర ప్రణాళిక ఉపయోగపడనుంది.
3. నిధుల సద్వినియోగం : మాస్టర్‌ప్లాన్ లేకపోవడంతో నాలాల అభివృద్ధి పనులు ఇష్టానుసారం చేస్తున్నారు. వాటిలో కొన్ని నిరుపయోగంగా మారడం, కొత్త సమస్యలను సృష్టిస్తున్నాయి. మాస్టర్‌ప్లాన్‌తో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, ప్రాధాన్యక్రమంలో సమస్యలను పరిష్కరించడం.
4. సుస్థిర అభివృద్ధి : నీటి ప్రవాహాన్ని నియంత్రించే మొక్కలు నాటడం, రెయిన్ గార్డెన్‌ల అభివృద్ధి, వరదను భూమిలోకి ఇంకించే భూగర్భ కాలువల అభివృద్ధికి ప్రతిపాదనలు రూపుదిద్దుకోనున్నాయి.

# టీజీఎస్ఆర్టీసీ సూపర్ ప్లాన్

-మొదటిపేజీ తరువాయి

కలిసి లిఖితపూర్వకంగా వివరించాలని ఆర్టీసీ అధికారులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. టికెట్ రాయితీ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం తమకు తిరిగి చెల్లించేలా ప్రతిపాదనను సిద్ధం చేసినట్లు సమాచారం.

**అన్ని బస్సుల్లో అమలు**

వృద్ధులకు బస్ టికెట్లపై రాయితీ కల్పిస్తే ఆర్టీసీకి ప్రయాణికుల ఆదరణ పెరుగుతుంది. ఇప్పటికే బాలికలు, మహిళల ఉచిత ప్రయాణం కోసం ప్రభుత్వం, ఆర్టీసీ కలిసి మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నాయి. దీంతో నిత్యం 34 లక్షలకు పైచిలుకు బాలికలు, మహిళలు ఉచిత ప్రయాణాలు చేస్తున్నారు. అయితే ఈ పథకం ఆర్డినరీ, మెట్రో ఎక్స్?ప్రెస్? బస్సులకే పరిమితం. కేవలం తెలంగాణ వాసులకే వర్తిస్తుంది. అయితే వృద్ధులకు కల్పించే రాయితీని అన్ని రకాల బస్సులకు వర్తింపజేసే ప్రతిపాదన ఆర్టీసీలో ఉన్నట్లు తెలుస్తోంది.

**ఆ కారణంతోనే వృద్ధులకు టికెట్లపై రాయితీ**

మహాలక్ష్మి ప్రయాణాల టికెట్ల డబ్బు ప్రభుత్వం నుంచి ఆర్టీసీకి రావడానికి కాస్త సమయం పడుతోంది. ఈ కారణంగా ఉద్యోగులకు జీతాలు, డీజిల్, ఇతర ఖర్చులకు ఎప్పటికప్పుడు చెల్లించేందుకు సంస్థ కొంత ఇబ్బంది పడుతోంది. ఈ నేపథ్యంలో టికెట్ల ద్వారా నేరుగా వచ్చే ఆదాయాన్ని చెల్లించేందుకు అధికారులు ఇతర మార్గాలను అన్వేషిస్తున్నారు. ఇందులో భాగంగానే వృద్ధులకు టికెట్‌పై రాయితీ అంశాన్ని చర్చిస్తున్నట్లు సమాచారం.

**ప్రయాణికుల సంఖ్య పెంచే దిశగా ప్రయత్నాలు**

మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణం కల్పిస్తూనే, ప్రయాణికుల సంఖ్య పెంచే దిశగా ఆర్టీసీ అడుగులు వేస్తోంది. ఇప్పటికే ఈ పథకం ద్వారా ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. వీకెండ్స్? వస్తే ప్రయాణికుల సంఖ్య రెట్టింపవుతుంది. ఒకవైపు వృద్ధులకు టికెట్?పై రాయితీ యోచిస్తూ, మరోవైపు పండుగలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. దూర ప్రయాణాలు చేసే వారికి బస్‌లో స్నాక్స్ అందిస్తున్నారు. దానికి ఛార్జీలను టికెట్లోనే కలుపుతున్నారు. పండుగలప్పుడు ప్రయాణాలు చేసేవారికి లక్కీడ్రా బాక్స్‌లు పెట్టి, విలువైన కానుకలు అందజేస్తున్నారు. దానికి టికెట్ కచ్చితంగా ఉండాలి. ఇలా నిత్యం ప్రయాణికుల సంఖ్య పెంచేందుకు ఆర్టీసీ అధికారులు నూతన మార్గాలను వెతుకుతున్నారు.

**ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో రాయితీ అమలు**

ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో 60 ఏళ్లు దాటిన వారికి టికెట్‌పై 25 శాతం రాయితీ కల్పిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల్లో ఈ తరహా రాయితీ ఇస్తున్నారు. సీనియర్ సిటిజన్ వయసు, టికెట్?పై ఇచ్చే రాయితీ రాష్ట్రాలవారీగా వేర్వేరుగా ఉన్నాయి. ఆయా రాష్ట్రాల వారు వారి ప్రతిపాదనలు సంబంధించిన విధంగా పెట్టుకున్నారు. టీజీఎస్ ఆర్టీసీలో సగటున 57 లక్షల మంది ప్రయాణాలు చేస్తున్నారు. వృద్ధులకు రాయితీ కల్పిస్తే ప్రయాణికులు పెరుగుతారని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు.

# గ్రీన్ చానల్, అంబులెన్స్, కోసం సిగ్నలింగ్

హైదరాబాద్

హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని దష్టిలో పెట్టుకుని... అంబులెన్సులు, అత్యవసర సేవలు, ప్రముఖుల వాహనాల కోసం ప్రత్యేక సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చేందుకు జీహెచ్ఎంసీ కసరత్తు చేస్తోంది. ఆయా వాహనాలు సిగ్నల్‌కి సమీపింలోకి రాగానే.. ఆటోమేటిక్‌గా గ్రీన్ సిగ్నల్ పడేలా ఏర్పాట్లు చేయనున్నారు. ఈ నూతన విధానం వల్ల సీఎం, మంత్రులు, గ్రీన్ చానెల్ వాహనాలు ట్రాఫిక్‌లో ఇరుకోక్కుండా వేగంగా వెళ్లిపోవచ్చని చెబుతున్నారు. ముఖ్యంగా అంబులెన్స్‌లకు ఈ నూతన విధానం ఎంతో మేలు చేస్తుందని భావిస్తున్నారు. భాగ్యనగరంలో ట్రాఫిక్ రద్దీ గురించి ఎంత తక్కువగా మాట్లాడుకుంటే అంత మంచిది. ఉదయం 7 గంటల ప్రాంతం నుంచి రాత్రి 9 గంటల వరకు కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన రద్దీ ఉంటుంది. సీఎం, మంత్రులు వంటి ప్రముఖులు వస్తుంటే.. ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను ఆపేసి.. వారికి దారి ఇస్తారు. అదే అంబులెన్స్‌లు వస్తే.. ట్రాఫిక్ వాళ్లు రూట్ క్లియర్ చేయరు.. జనాలు కూడా మాకేంటి.. మేం ముందుగా వెళ్లాలి అన్నట్లు అలానే ఉంటారుమనం చేసే చిన్న ఆలస్యం.. అంబులెన్స్‌లో ఉన్న వారి ప్రాణాలకు పెను ప్రమాదంగా మారే అవకాశం ఉంది. అయితే అంబులెన్స్‌లకు దారి ఇవ్వడం అనే అంశంపై చాలా మంది వాటికి ప్రత్యేకంగా రోడ్డు లేదా.. సైరన్ సౌండ్ విని.. అవి వెళ్లడానికి అనుమతిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతుంటారు. ఇక తాజాగా గ్రేటర్ అధికారులు కూడా ఇదే ఆలోచన అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.గ్రీన్ చానల్, అంబులెన్స్ , అత్యవసర సేవలు అలానే ప్రముఖుల వాహనాల కోసం జీహెచ్ఎంసీ అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకు రావడానికి కసరత్తు ప్రారంభించింది. ఈ వెహికల్స్ ప్రాధాన్య క్రమంలో మానవ ప్రమేయం లేకుండానే కూడళ్ల వద్ద నిలిచిపోకుండా.. ముందుకు సాగిపోయేలా సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. త్వరలో ప్రకటించనున్న టెండర్ నోటిఫికేషన్లో ఈ ప్రత్యేక సదుపాయం కల్పించాలని భావిస్తున్నారు.హైదరాబాద్ పరిధిలోని సిగ్నళ్ల నిర్వహణ కాంట్రాక్టు గడువు సెప్టెంబరు 30వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త సిగ్నళ్ల ఏర్పాటుతో పాటుగా ఉన్న వాటి నిర్వహణ కోసం త్వరలో టెండర్ ప్రక్రియను ప్రారంభించాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. ఒక్కో సారి 25 చొప్పున 50 కొత్త సిగ్నళ్లను ఏర్పాటు చేయడమే కాక.. ఇప్పటికే ఉన్న 404 సిగ్నళ్ల నాలుగేళ్ల నిర్వహణకు రూ.70 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు పర్యవేక్షణ యూనిట్ (పీఎంయూ) ఏర్పాటుకు సంబంధించి బుధవారం జీహెచ్ఎంసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 14వ తేదీ వరకు ఆసక్తి ఉన్న సంస్థలు తమ ప్రతిపాదనలు సమర్పించాల్సి ఉంటుంది.ఈ నూతన విధానం వల్ల సీఎం, మంత్రులు, గ్రీన్ చానెల్ వాహనాలు ట్రాఫిక్‌లో ఇరుకోక్కుండా వేగంగా వెళ్లిపోవచ్చని చెబుతున్నారు. ముఖ్యంగా అంబులెన్స్‌లకు ఈ నూతన విధానం ఎంతో మేలు చేస్తుందని భావిస్తున్నారు. భాగ్యనగరంలో ట్రాఫిక్ రద్దీ గురించి ఎంత తక్కువగా మాట్లాడుకుంటే అంత మంచిది. ఉదయం 7 గంటల ప్రాంతం నుంచి రాత్రి 9 గంటల వరకు కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన రద్దీ ఉంటుంది. సీఎం, మంత్రులు వంటి ప్రముఖులు వస్తుంటే.. ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను ఆపేసి.. వారికి దారి ఇస్తారు. అదే అంబులెన్స్‌లు వస్తే.. ట్రాఫిక్ వాళ్లు రూట్ క్లియర్ చేయరు.. జనాలు కూడా మాకేంటి.. మేం ముందుగా వెళ్లాలి అన్నట్లు అలానే ఉంటారుమనం చేసే చిన్న ఆలస్యం.. అంబులెన్స్‌లో ఉన్న వారి ప్రాణాలకు పెను ప్రమాదంగా మారే అవకాశం ఉంది. అయితే అంబులెన్స్‌లకు దారి ఇవ్వడం అనే అంశంపై చాలా మంది వాటికి ప్రత్యేకంగా రోడ్డు లేదా.. సైరన్ సౌండ్ విని.. అవి వెళ్లడానికి అనుమతిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతుంటారు. ఇక తాజాగా గ్రేటర్ అధికారులు కూడా ఇదే ఆలోచన అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.గ్రీన్ చానల్, అంబులెన్స్ , అత్యవసర సేవలు అలానే ప్రముఖుల వాహనాల కోసం జీహెచ్ఎంసీ అధునాతన సిగ్నలింగ్



వ్యవస్థను అందుబాటులోకి తీసుకు రావడానికి కసరత్తు ప్రారంభించింది. ఈ వెహికల్స్ ప్రాధాన్య క్రమంలో మానవ ప్రమేయం లేకుండానే కూడళ్ల వద్ద నిలిచిపోకుండా.. ముందుకు సాగిపోయేలా సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. త్వరలో ప్రకటించనున్న టెండర్ నోటిఫికేషన్లో ఈ ప్రత్యేక సదుపాయం కల్పించాలని భావిస్తున్నారు.హైదరాబాద్ పరిధిలోని సిగ్నళ్ల నిర్వహణ కాంట్రాక్టు గడువు సెప్టెంబరు 30వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త సిగ్నళ్ల ఏర్పాటుతో పాటుగా ఉన్న వాటి నిర్వహణ కోసం త్వరలో టెండర్ ప్రక్రియను ప్రారంభించాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. ఒక్కో సారి 25 చొప్పున 50 కొత్త సిగ్నళ్లను ఏర్పాటు చేయడమే కాక.. ఇప్పటికే ఉన్న 404 సిగ్నళ్ల నాలుగేళ్ల నిర్వహణకు రూ.70 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు పర్యవేక్షణ యూనిట్ (పీఎంయూ) ఏర్పాటుకు సంబంధించి బుధవారం జీహెచ్ఎంసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 14వ తేదీ వరకు ఆసక్తి ఉన్న సంస్థలు తమ ప్రతిపాదనలు సమర్పించాల్సి ఉంటుంది.నూతనంగా ప్రవేశపెట్టబోయే సిగ్నలింగ్ వ్యవస్థలో అంబులెన్స్‌లను, అత్యసవర సేవలందించే, ప్రముఖుల కాన్వాయ్‌లు వచ్చే సమయంలో గ్రీన్ సిగ్నల్ దానంతట అది పడేలా నూతన సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. ఇందుకోసం ఆయా వాహనం/ వాహనాల నంబర్లు, ఏ మార్గంలో వెళ్తాయన్నదానికి సంబంధించిన సమాచారాన్ని బయలుదేరడానికి ముందే ట్రాఫిక్ పోలీస్ అధికారులకు అందించాలి. అప్పుడు వారుఈ వివరాలను ఐసీసీసీకి పంపుతారు. సదరు వాహనాలు సిగ్నల్‌కి 25 మీటర్ల దూరంలో ఉన్నప్పుడే సెన్సార్ గుర్తించి.. అవి ముందుకు వెళ్లిపోయేలా గ్రీన్ సిగ్నల్ ఇస్తుంది. ఇందు కోసం ఐసీసీసీలో టెక్నికల్ సిబ్బంది ప్రోగ్రామింగ్ చేస్తారని ఓ అధికారి తెలిపారు.

## ఆధారాలు చూపించు.. లేదంటే క్షమాపణ చెప్పు

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తనపై చేసిన ఆరోపణలను 48 గంటల్లోగా వెనక్కి తీసుకుని, బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బండి సంజయ్‌పై పరువునష్టం దావా వేసి కోర్టుకు ఈడుస్తానని కేటీఆర్ గట్టిగా హెచ్చరించారు. ఈ మేరకు త్వరలోనే ఆయనకు అధికారికంగా లీగల్ నోటీసులు పంపనున్నట్లు స్పష్టం చేశారు. కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్, రాజకీయ లబ్ధి కోసమే తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు సంబంధించి ఒక్కటంటే ఒక్క ఆధారం ఉన్నా బయటపెట్టాలని సవాల్ విసిరారు. కేవలం తన ఢిల్లీ బాస్‌లను మెప్పించడం కోసమే బండి సంజయ్ ఇలాంటి వీధి డ్రామాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ తీరుపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న వ్యక్తికి ఇంటెలిజెన్స్ పనితీరుపై కనీస అవగాహన అటుంచి, సాధారణ పరిజ్ఞానం కూడా లేదు. ఆయన వ్యాఖ్యలు హద్దులు మీరుతున్నాయి" అని విమర్శించారు. "ఢిల్లీ బాస్‌ల చెప్పులు మోసినంత సులభం కాదు బాధ్యతాయుతమైన మంత్రి పదవిని నిర్వహించడం," అంటూ ఎద్దేవా చేశారు. బండి సంజయ్ చేస్తున్న అసత్య ప్రచారాలు ఆయన స్థాయిని మరింత దిగజార్చుతున్నాయని కేటీఆర్ అభిప్రాయపడ్డారు.

## వరద సమస్యకు శాశ్వత పరిష్కారం

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ నగరంలోని వరదనీరు మూసీని చేరేలా ప్రణాళికలు సిద్ధం చేయండి. ప్రతీ చెరువు, నాలాలు, ఇతర కాలువలను మూసీకి అనుసంధానం చేయండి. చెరువులను పునరుద్ధరణ, నాలాలను వెడల్పు ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయండి. ఎక్కడ వర్షం పడినా నీరు చెరువుల్లోకి, నాలాల్లోకి, అటునుంచి మూసీలోకి చేరేలా చర్యలు చేపట్టండి. భవిష్యత్ లో నగరంలో ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా ఉండాలంటే మూసీ పునరుజ్జీవనం అవసరం. మూసీ పునరుజ్జీవనమే వరద సమస్యకు శాశ్వత పరిష్కారమని ఆ దిశగా ప్రణాళికలు రూపొందించండి. మూసీ పునరుజ్జీవనంతో వర్షాకాలంలో నీటి ప్రవాహం, ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టొచ్చు. ఆ దిశగా హైదరాబాద్ నగర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి' అని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు జారీ చేశారు.

## కమీషన్ల కోసమే కాళేశ్వరం

-మొదటిపేజీ తరువాయి

పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. ప్రతి పథకంలో కమీషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీసాబేగానికి తొలి పట్టా అందించినట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు.

**గత ప్రభుత్వం పదేళ్ల పాటు ఎవరికీ రేషన్ కార్డులు ఇవ్వలేదు**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. "పార్టీలకు అతీతంగా పేదవాడైతే చాలు.. ఇళ్లు ఇవ్వాలని అధికారులకు చెప్పాం. పేదల ముఖంలో నవ్వు చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్లను కొందరికి మాత్రమే ఇచ్చింది. పదేళ్ల పాటు ఎవరికీ రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 6.50 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చాం. రైతుభరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు జమ చేశాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం వేల కోట్ల కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. రూ.లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలింది. నిర్మాణంలో జరిగిన అక్రమాలను విచారణ కమిషన్ బయటపెట్టింది. బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులను కేంద్రంలోని భాజపా ఆమోదించలేదు. బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న భాజపాకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలి" అని పొంగులేటి తెలిపారు

## నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలు

-మొదటిపేజీ తరువాయి

తర్వాత నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలు జరుగుతున్నట్లు చెప్పారు. "ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ సిఫార్సులతో తిరిగి పనులు మొదలుపెట్టాలి. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మీ పనికే నిలిచిపోవడం దురదృష్టకరం. ఎస్ఎల్‌బీసీ పూర్తి కానందున ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు ఖర్చవుతోంది. అత్యాధునిక సాంకేతికతతో ముందుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్జీఆర్ఐ సర్వేతో భూగర్భం కి.మీ దిగువ వరకు మ్యాపింగ్ చేయొచ్చు. కచ్చితమైన ప్రణాళిక కోసం లైడార్ సర్వే కూడా చేస్తాం. నాణ్యతలో రాజీపడకుండా మంత్రివర్గం ఆమోదించిన అంచనాతో ప్రాజెక్టు పనులు చేపట్టాలి"అని మంత్రి తెలిపారు. మరోవైపు ఎస్ఎల్‌బీసీ సొరంగానికి హెలికాప్టర్‌తో మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వేకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రూ.2.36 కోట్లతో నామినేషన్ పద్ధతిన ఎన్జీఆర్ఐకి పనులు అప్పగించింది.

## పెనాల్టీలు కాదు..బహూమతులు

కరీంనగర్

వాహనం నడిపే వారైనా ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాల్సి ఉంటుంది. లేదంటే భారీగా జరిమానాలు విధిస్తారు. సిగ్నల్ జంపింగ్, రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే.. మీ జేబులు గుల్ల కావాల్సిందే. అయితే ఇక్కడ జరిమానాలు ఒక్కటే చెల్లిస్తే సరిపోతుంది అనుకుంటే పొరపాటే.. చాలా మంది కూడా ఇలానే ఆలోచిస్తారు. అయితే హెల్మెట్ లేకుండా వాహనం నడిపే సమయంలో పొరపాటున ప్రమాదం జరిగితే ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుంది. అప్పుడు ఎంత జరిమానా చెల్లించినా ప్రాణాలు తిరిగి రావు. వీటి అవసరంపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన కార్యక్రమాలతో పాటు.. హెల్మెట్ ధరించిన వారికి ప్రోత్సాహకాలు కూడా అందిస్తున్నారు.ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ద్వి చక్ర వాహనం నడిపిన వారు ఎవరైనా హెల్మెట్ పెట్టుకోవాల్సిందే. ఇలా చేయని వారికి జరిమానాలు విధించడం జరుగుతుంది. అయితే కొంతమంది వీటిని ట్రాఫిక్ పోలీసుల నుంచి తప్పించుకునే ప్రయత్నంలో భాగంగానే వాడుతున్నారు. దీని వల్ల ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వస్తుంది. ఇటువంటి ఘటనలు ఇటీవల హైదరాబాద్‌తో పాటు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చోటు చేసుకుంటున్నాయి. అయితే.. హెల్మెట్ ధరించడం వల్ల వచ్చే ప్రయోజనాల గురించి ట్రాఫిక్ పోలీసులు నిరంతరం అవగాహన కల్పిస్తున్నారు. అంతే కాకుండా.. హెల్మెట్ పెట్టుకొని డ్రైవింగ్ చేసిన వారికి ప్రోత్సాహకాలు కూడా అందిస్తున్నారు. తాజాగా ఇలా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం నడిపిన మహిళలకు ట్రాఫిక్ పోలీసులు చీరలు పంపిణీ చేశారు. రామగుండం ట్రాఫిక్ పోలీసుల వెరైటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఈరోజు వినూత్న కార్యక్రమానికి ట్రాఫిక్ పోలీసులు శ్రీకారం చుట్టారు. హెల్మెట్ పెట్టుకుని ద్విచక్ర వాహనం నడిపిన మహిళలకు ట్రాఫిక్ పోలీసులు చీరలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశంలో అధికంగా రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. అయితే మనం అజాగ్రత్తగా నడిపినట్లు అయితే మనతోపాటు రోడ్డుపై నడిచేవారు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు.

# ఎస్ఐఆర్ ఒక వ్యవస్థీకృత చోరీ



బిహార్ ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఒక 'సంస్థాగత దొంగతనం'గా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభివర్ణించారు. 'పేదల ఓటు హక్కులను హరించే లక్ష్యంతో ఎన్నికల సంఘం, బీజేపీతో బహిరంగంగా కుమ్మక్కు అవుతోంది' అని తీవ్ర ఆరోపణలు చేశారు.
రాహుల్ గాంధీ తన యూట్యూబ్ ఛానల్లో ఈ ఆరోపణలు చేస్తూ ఓ వీడియో పోస్ట్ చేశారు. అందులో 'మేము ఈసీ చేస్తున్న చోరీని పట్టుకున్నాము. అది తెలుసు కాబట్టే ఈసీ బిహార్లో ఎస్ఐఆర్ను తీసుకువచ్చింది' అని అన్నారు.

**ఎన్నికలను ప్రభావితం చేసేందుకు!**

ఎలక్షన్ కమిషన్, బీజేపీలు కలిసి ఎన్నికలను కూడా ప్రభావితం చేసేందుకు కుమ్మక్కు అయ్యాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశంలోని వివిధ నియోజక వర్గాల్లో జరిగిన 'ఓట్ల చోరీ'పై కాంగ్రెస్ చేసిన దర్యాప్తు గురించి తన యూట్యూబ్ వీడియోలో వివరించారు. అందులో ఒక ఉదాహరణగా, 2024 లోక్? సభ ఎన్నికలకు సంబంధించి, కర్ణాటకలోని ఒక నియోజకవర్గం డేటాను ఆయన విశ్లేషణ చేశారు.

**రాహుల్ గాంధీ ఆ వీడియోలో ఏం చెప్పారంటే?**

"కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ లోక్సభ స్థానంలోని మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్లో 5 రకాల అవకతవకలు జరిగాయి. దీనితో లక్షకు పైగా ఓట్లు చోరీకి గురయ్యాయి. ఎలా అంటే?
2024 లోక్సభ ఎన్నికల సమయంలో, మహాదేవపుర సెగ్మెంట్?లో 1,00,250 ఓట్లు చోరీకి గురయ్యాయి. అందులో 11,965 ఓట్లు నకిలీవి. 40,009 మందివి నకిలీ లేదా చెల్లని చిరునామాలు, 10,452 మంది బల్క్ ఓటర్లు లేదా ఒకే చిరునామా కలిగిన ఓటర్లు. 4,132 మంది చెల్లని ఫోటోలు ఉన్న ఓటర్లు. 33,692 మంది ఓటర్లు ఫారమ్? 6ను దుర్వినియోగం చేశారు. మహాదేవపుర లాగానే మన దేశంలో 100కుపైగా అసెంబ్లీ సెగ్మెంట్లలో ఇలా ఓట్ల చోరీ జరిగి ఉంటుందని నేను నమ్ముతున్నాను. వాస్తవానికి బీజేపీకి 10-15 సీట్లు తక్కువ వచ్చుంటే, మోదీ ప్రధానమంత్రి అయ్యుండేవారు కాదు. ఇండియా కూటమి ప్రభుత్వం వచ్చి ఉండేది.
ఇంకా క్లియర్గా చెప్పాలంటే, మహాదేవపురలో 11,965 మంది డూప్లికేట్ ఓటర్లు ఉన్నారు. గుర్?కీరత్? సింగ్ డాంగ్ దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 4 వేర్వేరు బూతుల్లో ఓటరుగా ఉన్నాడు.
మహాదేవపురలో చాలా మంది ఓటర్ల ఇంటి నెంబర్? 0. ఇలా చెల్లని చిరునామాలతో 40,009 మంది ఓటర్లు ఉన్నారు.
ఇంటి నంబర్ 35లో ఏకంగా 80 మంది ఓటర్లు ఉన్నారు. ఇలాంటి బల్క్ అడ్రస్?లు ఉన్న ఓటర్లు మహాదేవపురలో 10,452 మంది ఉన్నారు.
ఇక చెల్లని ఫోటోలు ఉన్న ఓటర్లు 4,132 మంది ఉన్నారు.
ఫారమ్ 6 దుర్వినియోగం చేసి ఓటర్లు 33,692 మంది ఉన్నారు. ఇందులో రెండు నెలల్లో రెండు సార్లు నమోదు చేసుకున్న 70 ఏళ్ల మహిళ శకున్? రాణి ఉన్నారు. ఈ విధంగా బీజేపీ, ఈసీ భారతదేశంలో ఎన్నికలను ప్రభావితం చేయడానికి కుట్ర పన్నుతున్నాయి. దీనికి సంబంధించిన మొత్తం ఆధారాలు ఇక్కడ ఉన్నాయి. మేము కేవలం నకిలీ ఓట్ల చేరికను మాత్రమే పరిశీలించాం. అయితే నిజమైన ఓటర్ల తొలగింపు సంఖ్య, కొత్త ఓటర్ల చేరిక కంటే చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.
ప్రస్తుతానికి మేము ఒక రకమైన ఓట్ల చోరీని మాత్రమే గుర్తించగలిగాము. ఇతర పద్ధతులను ఇంకా పరిశీలించలేదు. అయితే ఎలక్షన్ కమిషన్ చేస్తున్నది రాజద్రోహం. మా సమయం వచ్చినప్పుడు, వాళ్లను కచ్చితంగా పట్టుకుంటాం. ఎవర్నీ విడిచిపెట్టం"

**ఎందుకు జాప్యం చేస్తున్నారు?**

బిహార్లో ఎస్ఐఆర్ ముగిసిన తరువాత, ఓటర్ల జాబితాలో పేర్లను చేర్చమని, లేదా తొలగించమని ఏ రాజకీయ పార్టీ తమను సంప్రదించలేదని ఎలక్షన్ కమిషన్ స్పష్టం చేసింది. అంతేకాదు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పుడు ఎందుకు అభ్యంతరాలు లేవనెత్తడం లేదని ప్రశ్నించింది. "రాహుల్ గాంధీ ఎప్పటిలాగే, ఈసీ ప్రశ్నలకు, బిహార్? ఎన్నికల తరువాతే బదులు ఇస్తారని తెలుస్తోంది" అని ఓ ఎన్నికల అధికారి ఎద్దేవా చేశారు. కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్ల చోరీ జరిగిందని లోక్?సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించిన నేపథ్యంలో ఈసీ ఈ విధంగా ప్రతిస్పందించింది.

# ట్రంప్‌కు మరో షాక్



న్యూఢిల్లీ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్కు మరో షాకిచ్చారు భారత ప్రధాని నరేంద్ర మోదీ. అమెరికా-భారత్ల మధ్య నెలకొన్న టారిఫ్ల వివాదంతో రష్యాతో వాణిజ్య సంబంధాలకే మోదీ జై కొట్టారు. శుక్రవారం రష్యా అధ్యక్షుడు పుతిన్క స్వయంగా ఫోన్ చేసిన మోదీ.. ఆయనతో సుదీర్ఘంగా మాట్లాడారు. ఈ క్రమంలోనే భారత్కు రావాలని మోదీ ఆహ్వానించారు. 23వ భారత-రష్యా వార్షిక సదస్సుకు హాజరుకావాలని మోదీ ఆహ్వానం పలికారు. మరొకవైపు ఉక్రెయిన్లో తాజా పరిస్థితులను మోదీకి వివరించారు పుతిన్. ఉక్రెయిన్తో సంబంధాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పుతిన్కు విన్నవించారు మోదీ. ఇదే సమయంలో రష్యాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. రష్యా అధ్యకుడు పుతిన్తో ఫలప్రదమైన సంభాషణ జరిగిందని ప్రధాని మోదీ ఎక్స్లో పోస్టు చేశారు. ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతిపై సమీక్ష జరిపామని తెలిపారు. ఈ ఏడాది చివర్లో పుతిన్కు ఆతిథ్యం ఇచ్చేందుకు ఎదురు చూస్తున్నానని రాసుకొచ్చారు. ఇప్పటికే బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డా సిల్వా, ప్రధాని మోదీ ఫోన్లో మాట్లాడుకున్నారు. ఇరుదేశాలపై అమెరికా 50 శాతం సుంకాలు విధించటంతో ఇరు దేశాధినేతలు ఏం మాట్లాడుకున్నారన్న దానిపై ఆసక్తి నెలకొంది.

**భారత్లో పర్యటించనున్న పుతిన్**

మరోవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్ త్వరలో భారత్కు రానున్నారు. ఈ ఏడాది చివర్లో ఆయన పర్యటన ఉండనుందని, దీనికి సంబంధించిన తేదీల ఖరారుపై కసరత్తు చేస్తున్నట్లు జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్ వెల్లడించారు. రష్యా పర్యటనలో ఉన్న డోభాల్, గురువారం రష్యా భద్రతామండలి కార్యదర్శి సెర్గీ షోయిగుతో సమావేశమైన అనంతరం ఈ ప్రకటన చేశారు. మరోవైపు అధ్యక్షుడు పుతిన్తోనూ డోభాల్ సమావేశమయ్యారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందనే కారణంతో భారత్?పై 25శాతం విధించారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్. అనంతరం ఇటీవల దీనిని మరో 25శాతం టారిఫ్?లను పెంచారు. వాణిజ్య చర్చలు కొనసాగుతుండగానే మొత్తంగా భారత్? దిగుమతులపై అమెరికా 50శాతం సుంకాలు విధించింది. మొదట విధించిన సుంకాలు ఆగస్టు 7 నుంచి అమల్లోకి రాగా, అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. కాగా, అమెరికా సుంకాలపై ప్రధాని మోదీ పరోక్షంగా స్పందించారు. రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదంటూ తేల్చి చెప్పారు. ఎంత మూల్యమైనా చెల్లించేందుకు తాను సిద్ధమేనని స్పష్టం చేశారు.

**అమెరికా ఆయుధాల కొనుగోలుకు భారత్ విముఖత**

అగ్రరాజ్యం నుంచి కొత్త ఆయుధాలను, వైమానిక విమానాలను కొనుగోళ్లను తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ క్రమంలోనే రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ తన అమెరికా పర్యటన రద్దు చేసుకున్నారు. ట్రంప్ భారత్పై విధించిన భారీ సుంకాలతో డొనాల్డ్ ట్రంప్ రెండో దఫా పాలనలో అమెరికా, భారత్ మధ్య సంబంధాలు దెబ్బతింటున్నాయిభారత్ మిత్రదేశమే అయినా అమెరికాతో వాణిజ్యం అనుకున్నంత సంతృప్తిగా జరగడం లేదని.. పైగా రష్యాతో చమురు కొనుగోళ్లు జరుపుతోందంటూ ట్రంప్ గతంలో 25 శాతం టారిఫ్ విధించారు. ఆపై అగష్టు 6వ తేదీన.. తాను చెప్పినా వినలేదంటూ మరో 25 శాతం సుంకాలు ప్రకటించారు. అమెరికాతో వాణిజ్యం జరిపే దేశాల్లో భారత్పై విధించిన సుంకమే హయ్యెస్ట్. దీంతో.. ట్రంప్ నిర్ణయాన్ని భారత్ అన్యాయంగా పేర్కొంది. అమెరికా, ఐరోపా దేశాలు తమ దేశాలకు అనుగుణంగా రష్యాతో వాణిజ్యం చేస్తుండడాన్ని ప్రముఖంగా లేవనెత్తింది కూడా. అయితే భారత్తో వాణిజ్య చర్చలు ఉండబోవని ట్రంప్ తాజాగా వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో ట్రంప్ టారిఫ్ వార్పై తాము కూడా తగ్గేదే లేదని భారత్ సంకేతాలిచ్చింది. రష్యాతో చమురు ఒప్పందాలు ఆగేది లేదని భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది. అదే సమయంలో.. రాజీ పడేది లేదని, సుంకాలతో భారీ మూల్యం చెల్లించేందుకైనా సిద్ధమని భారత ప్రధాని మోదీ ప్రకటించారు. అమెరికా సుంకాలపై అటు రష్యా, ఇటు అనూహ్యంగా చైనా భారత్కు మద్దతుగా నిలిచాయి. ఈ క్రమంలో.. భారత ప్రధాని మోదీ త్వరలో చైనాలో పర్యటిస్తుండగా, రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ పర్యటనకు వస్తుండడం ఆసక్తికర చర్చకు దారి తీసింది. ప్రత్యేకంగా పుతిన్కు ఫోన్ చేసి మోదీ ఆహ్వానించి ట్రంప్కు ఊహించని షాకిచ్చారు మోదీ.

# మోదీ దెబ్బ.. ఇది ట్రంప్ రాయబారమా?

అమెరికా విషయంలో ఏదైతే అది అయ్యిందనే నిర్ణయానికొచ్చింది భారత్. ఇప్పటిరకూ అమెరికాతో సంబంధాలపై ఆచితూచి అడుగులేసిన భారత్.. ఇప్పుడు ఒక అడుగు ముందుకేసి రష్యాతో వాణిజ్య ఒప్పందానికే ఓకే చెప్పింది. గత కొంతకాలంగా ట్రంప్ విధించే సుంకాలపై సహనంగా ఉన్న భారత్.. అమెరికా ఆయుధాల కొనుగోలుకు తాత్కాలికంగా ఫుల్స్టాప్ పెట్టింది. 'రోజూ భయపడుతూ కూర్చుంటే ట్రంప్ ఏదొక నిర్ణయంతో ఇరకాటంలో పెడుతూనే ఉంటారని నిర్ణయానికి ముగింపు పలకాలనే ఉద్దేశంతో భారత్.. ఎట్టకేలకు స్పందించింది. ఎంత సుంకాన్ని అయినా భరిస్తామని, అయితే రష్యాతో వాణిజ్య ఒప్పందం విషయంలో రాజీ పడేది లేదనే సంకేతాలు పంపింది. ఇప్పటివరకూ అమెరికాను మిత్రదేశంగా భావించిన భారత్.. ఉపయోగం లేని మిత్రత్వం అవసరం లేదనే విషయాన్ని యూఎస్కు అర్థమయ్యేలా చెప్పేసింది. తర్వాత పరిస్థితులు ఎలా ఉన్నా. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు తాము లొంగమనే విషయాన్ని తేటతెల్లం చేసింది. అమెరికా-భారత్ల మిత్రత్వం దాదాపు చెడిందనే సంకేతాల నడుమ ఇజ్రాయిల్ రంగంలోకి దిగింది. ఇజ్రాయిల్ ప్రధాని నెతాన్యాహూ భారత్ పర్యటనకు రాబోతున్నట్లు తెలుస్తోంది. భారత పర్యటనలో నెతాన్యాహూ మోదీని కలిసి ఓ సలహా ఇవ్వనున్నారనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. మరి ఆ సలహా ఏమిటనేది పక్కన పెడితే.. డొనాల్డ్ ట్రంప్కు అత్యంత సన్నిహితుడైన నెతాన్యాహూ భారత్కు ఎందుకు రానున్నారనే చర్చ నడుస్తోంది. ఇది అమెరికా ఆడుతున్న డ్రామాగా ఉందని మరొక వాదన వినిపిస్తోంది. అమెరికాతో వాణిజ్య సంబంధాలను తాత్కాలికంగా పక్కన పెట్టిన భారత్ను ఒప్పించేందుకు నెతాన్యాహూను ట్రంప్ రాయబారిగా పంపడానికి సిద్ధమయ్యారనే వాదన తెరపైకి వచ్చింది. ప్రత్యేకంగా రష్యా అధ్యక్షుడు పుతిన్కు ఫోన్ చేసి మోదీ మాట్లాడటం, అమెరికా ఆయుధాలను, వైమానిక క్షిపణులకు కొనుగోలుపై భారత్ విముఖత వ్యక్తం చేసిన తరుణంలో నెతాన్యాహూ ఆ దిశగానే మోదీతో మాట్లాడేందుకు వస్తున్నట్లు తెలుస్తోంది. అమెరికా అనేది భారత్కు అతిపెద్ద మార్కెట్ అనే అంశం అందరికి తెలిసిందే. ఆటువంటి తరుణంలో కూడా భారత్.. అమెరికాతో రాజీ పడేందుకు సిద్ధంగా లేకపోవడంతో నెతాన్యాహూను ట్రంప్ రంగంలోకి దింపే ఆలోచన కూడా చేసి ఉండొచ్చు. ట్రంప్ అందితే జుట్టు, అందకపోతే కాళ్లు పట్టుకుంటారనే విమర్శ కూడా ఆయనపై ఉంది. అగ్రరాజ్యం అమెరికా అనేది మినహాయిస్తే ఇక్కడ ట్రంప్ గొప్పతనం ఏమీ లేదు. తాము చెప్పినట్లు 'ఆడాలని' ట్రంప్ అనుకుంటూ ఉంటారని, అది అన్ని దేశాలతో కుదరదనే విషయం భారత్ చెప్పకనే చెప్పేసింది.. ఇప్పుడు భారత్, రష్యా, చైనాల మైత్రితో అమెరికాకు గుండెల్లో రాయి పడినట్లే ఉంది. మూడు అగ్రదేశాలు ఏకం అవుతున్న తరుణంలో డొనాల్డ్ ట్రంప్ను కాస్త ఇరకాటంలో పడేసినట్లే ఉంది. ఎప్పుడూ భారత్కు వ్యతిరేకంగా ఉండే చైనా కూడా, ఇప్పుడు ట్రంప్ బెదిరింపులను తట్టుకోలేకపోతోంది. మన మంచిని కోరలేని శత్రువుకు అంగుళం చోటిస్తే మొత్తం ఆక్రమిస్తారంటూ ట్రంప్ వైఖరిని తీవ్రంగా తప్పుపట్టింది.

## మతం దాచి పెళ్లి చేసుకుంటే ఇకపై చెల్లదు

మత మార్పిడిలపై హరియాణా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మతాన్ని దాచిపెట్టి పెళ్లి చేసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ మేరకు హరియాణా చట్టవ్యతిరేక మతమార్పిళ్ల నిరోధక చట్టం 2022ను పాటించాలని జిల్లా కలెక్టర్లకు, పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ చట్టం ప్రకారం మతాన్ని దాచి చేసుకున్న పెళ్లి చెల్లదు. ఇంకా చట్టరీత్యా విచారణను ఎదుర్కోవాల్సి ఉంటుంది. దీంతో పాటు వివాహం కోసం జరిగే మతమార్పిడిని ఈ చట్టం నిరోధిస్తుంది. ఈ చట్టాన్ని అతిక్రమిస్తే జరిమానాతో పాటు శిక్షలు విధిస్తారు. అవేంటంటే
చట్ట వ్యతిరేక మత మార్పిడి 1-5 ఏళ్ల జైలు శిక్ష, సుమారు రూ. లక్ష జరిమానా
మతాన్ని దాచిపెట్టి వివాహం 3-10 ఏళ్ల జైలు శిక్ష, రూ. 3 లక్షల జరిమానా, వివాహం చట్టరీత్యా చెల్లదు.
ఎస్?సీ, ఎస్టీకి చెందిన మైనర్? లేదా ఇతర వ్యక్తులను మతం మారిస్తే 4-10 ఏళ్ల జైలు శిక్ష, సుమారు రూ.3 లక్షల జరిమానా
సామూహిక మత మార్పిడి (ఇద్దరికి మించితే) 5-10ఏళ్ల జైలుశిక్ష, సుమారు రూ.4 లక్షల జరిమానా
చట్ట వ్యతిరేక మత మార్పిడి ద్వారా జన్మించే శిశువును చట్టబద్ధంగానే పరిగణిస్తారు. అయితే, పిల్లల వారసత్వ హక్కులు మాత్రం మతం ఆధారంగా కాకుండా సాధారణ వారసత్వ హక్కులు వర్తిస్తాయి.
చట్టం ప్రకారం మత మార్పిడి ఎలా?
మతం మారాలని భావిస్తున్న వ్యక్తి మొదటగా డిప్యూటీ కమిషనర్? ఎదుట సంబంధిత డిక్లరేషన్? ఫారమ్?ను నింపాలి. ఒకవేళ మతం మారే వ్యక్తి మైనర్? అయితే, వారి తల్లిదండ్రులు తప్పనిసరిగా ఫారమ్? బీ నింపాలి. మత పెద్దలు, నిర్వాహకుల సమక్షంలో మార్పిడి జరుగుతుంటే అందుకు సంబంధించిన వివరాలను ముందుగానే ఫారమ్? సీ ద్వారా అందించాలి. ఆ తర్వాత వీటిని పరిశీలించి డిప్యూటీ కమిషనర్? నోటీసులు జారీ చేస్తారు.

**మత మార్పిడిని ఎలా ఆపాలి?**

నోటీసులు జారీ చేసిన తర్వాత ఎవరైనా 30 రోజుల లోపు డిప్యూటీ కమిషనర్?కు అభ్యంతరాలు తెలపాలి. గడువు ముగిసిన తర్వాత అభ్యంతరాలను పరిశీలించి దర్యాప్తు చేస్తారు. మత మార్పిడి బలవంతంగా, మోసపూరితంగా జరిగినట్లు తేలితే దీనిని రద్దు చేస్తారు. అయితే, ఎవరి మత స్వేచ్ఛను అడ్డుకోమని ప్రభుత్వ ఉద్దేశం కాదని, దీని పేరిట చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించడమేనని తెలిపింది.

## నిర్ణీత ప్రక్రియ ప్రకారమే రక్షణ కొనుగోళ్లు



అమెరికా నుంచి ఆయుధాల కొనుగోలుకు సంబంధించిన చర్చలను భారత్ నిలిపివేసిందంటూ ప్రచారంలో ఉన్న వార్తలను రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు తీవ్రంగా ఖండించాయి. ఆ వార్తలు పూర్తిగా అవాస్తవమని, కల్పితమని స్పష్టం చేశాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ వదంతులు తెరపైకి రావడం గమనార్హం. ఈ సున్నితమైన అంశంపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడనప్పటికీ, రక్షణ శాఖ వర్గాలు ఈ పుకార్లను తోసిపుచ్చాయి. "అమెరికాతో రక్షణ కొనుగోళ్లకు సంబంధించిన చర్చలను భారత్ నిలిపివేసిందంటూ వస్తున్న వార్తలు అవాస్తవం, కల్పితం. నిర్దేశిత నిబంధనల ప్రకారమే వివిధ కొనుగోళ్ల ప్రక్రియలు ముందుకు సాగుతున్నాయని స్పష్టం చేస్తున్నాం" అని ఓ అధికారి తెలిపారు. కొన్ని కీలక ఒప్పందాల ప్రకటన కోసం రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ త్వరలో వాషింగ్టన్ వెళ్లాల్సి ఉండగా, ఆ పర్యటన రద్దయిందని వచ్చిన వార్తల్లో కూడా నిజం లేదని తేల్చిచెప్పాయి. రష్యా నుంచి భారత్ చమురు దిగుమతి చేసుకుంటోందన్న కారణంతో, ఉక్రెయిన్పై దాడికి పరోక్షంగా నిధులు సమకూరుస్తోందని ఆరోపిస్తూ ఆగస్టు 6న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత వస్తువులపై అదనంగా 25 శాతం సుంకం విధించారు. దీంతో భారత ఎగుమతులపై మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. ఈ పరిణామంతో ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతిన్నాయని విశ్లేషకులు భావిస్తున్న తరుణంలో ఈ వదంతులు వ్యాపించాయి.

## అలహాబాద్ హైకోర్టు జడ్జి ఇష్యూ.. సీజేఐ గవాయ్ లేఖతో ఆదేశాలను వెనక్కు తీసుకున్న సుప్రీంకోర్టు

అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్?కు క్రిమినల్ కేసులు అప్పగించవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీనిపై జస్టిస్ జేబీ పార్దివాలా నేతృత్వంలోని ధర్మాసనానికి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ఓ లేఖ రాశారు. అందులో జస్టిస్ ప్రశాంత్ కుమార్ విషయంలో ఇచ్చిన ఆదేశాలను పునఃపరిశీలించాలని కోరారు. దీనితో ఆగస్టు 4న తాము ఇచ్చిన ఆదేశాల్లోని 2 పేరాలను సర్వోన్నత న్యాయస్థానం తొలగించింది. దీనిపై జస్టిస్ పార్దివాలా, "దేశ ప్రజల మనస్సుల్లో మన న్యాయవ్యవస్థ గౌరవం ఉండేలా చూసుకోవడమే లక్ష్యంగా ఆగస్టు 4న మేము ఉత్తర్వులు ఇచ్చాం. ఇది మన న్యాయవ్యవస్థపై విశ్వాసం బలోపేతం చేయడంలో తోడ్పడుతుంది. అయితే సీజేఐ రాతపూర్వకంగా అభ్యర్థన చేసినందున, ఆయనపై గౌరవంతో, మేము ఆగస్టు 4న ఇచ్చిన ఆదేశాల్లోంచి వరుసగా 25, 26 పేరాలను తొలగిస్తున్నాము. అయితే మేము ఈ పేరాగ్రాఫ్?లను తొలగిస్తున్నప్పటికీ, వీటిని పరిశీలించే బాధ్యతను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి వదిలేస్తున్నాం. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రోస్టర్ నిర్ణయించే అధికారం ఉంటుందని మేము అంగీకరిస్తున్నాం. మేము జారీ చేసిన ఆదేశాలు కూడా హైకోర్టు పారిపాలనాధికారంలో ఎలాంటి జోక్యం చేసుకోలేదని మేము స్పష్టం చేస్తున్నాం. అయితే సంస్థాగతంగా చట్ట పాలనను ప్రభావితం చేసే పరిస్థితిలు ఏర్పడినప్పుడు కచ్చితంగా సర్వోన్నత న్యాయస్థానం జోక్యం చేసుకుంటుంది." అని అన్నారు.
జస్టిస్ ఆర్.మహదేవన్ దీనిపై స్పందిస్తూ, "ఆ ఆదేశాలు న్యాయమూర్తి తప్పు లేదా పొరపాటుకు సంబంధించిన విషయం కాదు. అవి న్యాయవ్యవస్థపై గౌరవం, విశ్వాసాన్ని కాపాడే దృక్పథంతో జారీ చేసిన ఆదేశాలు" అని స్పష్టం చేశారు. "ఈ దేశంలో ప్రజలు న్యాయం కోసం వివిధ న్యాయస్థానాలను ఆశ్రయిస్తారు. అందులో 90 శాతం మంది కేవలం హైకోర్టుల వరకు మాత్రమే రాగలుగుతారు. కేవలం 10 శాతం మంది మాత్రమే న్యాయం కోసం సుప్రీంకోర్టు వరకు వస్తారు. అందుకే న్యాయవ్యవస్థ చట్టానికి అనుగుణంగా పనిచేయాలని, అసంబద్ధమైన, అహేతుకమైన ఆదేశాలు ఇవ్వరాదని ఆశిస్తుంటారు. కనుక సంస్థాగత విశ్వసనీయతను కాపాడుకోవడం హైకోర్టు బాధ్యత. ఒకవేళ కోర్టులో న్యాయపాలన సరిగ్గా కొనసాగించకపోతే లేదా న్యాయాన్ని రక్షించకపోతే, అది మన దేశ న్యాయ వ్యవస్థకే ఇబ్బంది ఏర్పడుతుంది" అని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది.

# దేశాన్ని ఊపేసిన నినాదం



భారత దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రధాన ఘట్టం, అనాడు దేశాన్ని ఊపేసిన నినాద మైన ఇండియా' (భారత్ ను వీడిపోండి' అనే నినాదాన్ని సూచించింది నాటి ముంబై మేయర్ మెహరల్లీ. సోషలిస్టు నాయకుడైన ఆయన దేశ స్వాతంత్ర్యోద్యమంలో ఎనిమిది సార్లు జైలుకెళ్లారు. ఉద్యమం నాటికి ముంబై మేయర్‌గా పనిచేస్తున్న 39 ఏళ్ల యూసుఫ్ మెహరల్లీ. మేయర్ పదవికి ఎన్నికైన తొలి సోషలిస్ట్ మెహరల్లీ. ఆయన స్వాతంత్ర్యోద్యమానికి ఊపునిచ్చిన 'క్విట్ ఇండియా' అనే పదం ఎలా పుట్టుకొచ్చిందో కే. గోపాలస్వామి రాసిన 'గాంధీ అండ్ బాంబే' పుస్తకంలో వివరించారు. దేశ స్వాతంత్ర్యోద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు వ్యూహ రచన చేస్తున్న మహాత్మాగాంధీ తన సహచరులతో ముంబైలో సమావేశమైనప్పుడు స్వాతంత్ర్య పోరాటానికి పనికి వచ్చే మంచి నినాదాలను సూచించాల్సిందిగా వారిని కోరారు. అందుకు 'గెటవుట్' అని ఎవరో సూచించారు. అదంత మర్యాదగ లేదని గాంధీ తిరస్కరించారు. 'రిట్రీట్ ఆర్ విత్ డ్రా' అన్న పదాన్ని రాజగోపాలచారి సూచించారు. అక్కడే ఉన్న యూసుఫ్ మెహరల్లీ 'క్విట్ ఇండియా' పదాన్ని సూచించారు. బాగుందని గాంధీజీ మెచ్చుకున్న వెంటనే ఆ పదాన్ని ఆమోదించారు. 1942 ఆగస్టు 8న ముంబయిలోని గొవాలియా బ్యాంక్ మైదానంలో జరిగిన సభలో ఆయన ఈ నినాదాన్ని ఇచ్చారు. 'క్విట్ ఇండియా' నినాదం భారత స్వాతంత్ర్య సమరాన్ని కొత్తపుంతలు తొక్కించింది. గాంధీజీ పిలుపు మేరకు ఆగస్టు 9 నుంచి 'క్విట్ ఇండియా' ఉద్యమం దేశవ్యాప్తంగా ఆరంభమైంది.గాంధీజీ దక్షిణాఫ్రికా నుండి భారత్ వచ్చాక దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య ఉద్యమం పలు రూపాల్లో విస్తరించింది. స్వపరిపాలన హోదా ఇవ్వకుంటే సత్యాగ్రహం ఉధృతం చేస్తామన్న తీర్మానాలు, రాజకీయ అసంతృప్తి, లాహోర్లో జరిగిన చారిత్రాత్మక సమావేశంలో సంపూర్ణ స్వతంత్ర సాధన పిలుపునకు క్రమానుగత హేతువులయ్యాయి. 1930 జనవరి 26న దేశం మొత్తం 'సంపూర్ణ స్వాతంత్ర్య దినంగా పాటించాలని నిర్ణయం జరిగింది. అనంతర పరిణామాలతో దశాబ్దకాలం పాటు కొనసాగిన వివిధ ఆందోళనలు సత్యాగ్రహాలు, నిరసనలు, బాంబు దాడులు, విధ్వంసం క్రమంలో– 'క్విట్ ఇండియా' (భారత్ ను వీడిపోండి' అనే నినాదాన్ని గాంధీజీ ఇచ్చారు. క్విట్ ఇండియా' నినాదాన్ని సూచించింది. క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రకటించడానికి ఒక నెలకు ముందుగానే 1942 జూలై 14వ తేదీ నుంచి అఖిల భారత కాంగ్రెస్ సమావేశం పూర్తి స్వాతంత్ర్యం లభించాలని తీర్మానం చేసింది. 1942 ఆగస్టు ఎనిమిదో తేదీ ముంబైలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని చేపట్టాలని తీర్మానించింది. 1942 ఆగస్టు 8 న, బొంబాయిలో గోవాలియా ట్యాంక్ మైదానంలో చేసిన క్విట్ ఇండియా ప్రసంగంలో గాంధీ "డూ ఆర్ డై" కి పిలుపునిచ్చాడు. గాంధీ ప్రసంగించిన గంటల్లోనే భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వం మొత్తాన్నీ విచారణనేది లేకుండా జైల్లో వేసింది. వీళ్ళలో చాలా మంది జైలులోనే, ప్రజలతో సంబంధం లేకుండా గడిపారు. ఆల్ ఇండియా ముస్లిం లీగ్, రాచరిక సంస్థానాలు, ఇండియన్ ఇంపీరియల్ పోలీస్, బ్రిటిషు ఇండియన్ ఆర్మీ, హిందూ మహాసభ, ఇండియన్ సివిల్ సర్వీస్, వైస్రాయ్ కౌన్సిల్ (ఇందులో ఎక్కువ మంది భారతీయులు ఉన్నారు) లు బ్రిటిషు వారికి మద్దతుగా నిలిచాయి. ఉద్యమంలో పాల్గొన్న గాంధి, పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ వంటి పలువురు నాయకులను బ్రిటిష్ పోలీసులు అరెస్ట్ చేసి అహమ్మద్ నగర్‌లోని పోర్ట్ కారాగారంలో బంధించారు. ఆగస్టు తొమ్మిదో తేదీ ఉదయం ముంబై బహిరంగ సమావేశానికి మూడు లక్షల మంది ప్రజలు హాజరయ్యారు. అయితే ఈ ఉద్యమాన్ని ముందుండి నడిపించే నేతలు లేకపోవడంతో, యువ వీరవనిత అరుణా ఆసఫ్ అలీ ఈ కాంగ్రెస్ బహిరంగ సభకు నాయకత్వం వహించి, జెండా ఆవిష్కరణ గావించారు. 1942 ఆగస్టు 9 నుండి 1942 సెప్టెంబరు 21 వరకు, క్విట్ ఇండియా ఉద్యమంలో స్థానిక నిర్ణయాల మేరకు 550 పోస్టాఫీసులు, 250 రైల్వే స్టేషన్లపై దాడి చేసారు. అనేక రైలు మార్గాలను దెబ్బతీసారు. 70 పోలీస్ స్టేషన్లను ధ్వంసం చేసారు. 85 ఇతర ప్రభుత్వ భవనాలను తగలబెట్టడమో, ధ్వంసం చెయ్యడమో చేసారు. టెలిగ్రాఫ్ వైర్లు కత్తిరించిన సందర్భాలు సుమారు 2,500 ఉన్నాయి. బీహార్‌లో అత్యధిక స్థాయిలో హింస జరిగింది. శాంతి భద్రతలను పునరుద్ధరించడానికి భారత ప్రభుత్వం 57 బెటాలియన్ బ్రిటిషు దళాలను మోహరించింది. ఇలాంటి సంఘటనలకు ఆందోళన చెందిన బ్రిటిషు వారు వెంటనే స్పందించి గాంధీని, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (జాతీయ నాయకత్వం) సభ్యులందరినీ జైలులో పెట్టగా, ఆ తరువాత కాంగ్రెస్ పార్టీని బ్రిటిషు ప్రభుత్వం నిషేధించింది. గాంధీ అహింసాయుత సిద్దాంతాలకు వ్యతిరేకంగా 1943 వ సంవత్సరానికి క్విట్–ఇండియా ఉధ్యమం నీరసించింది. అయితే క్విట్ ఇండియా ఉద్యమం యొక్క స్వర్ణోత్సవానికి గుర్తుగా 1992 లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1 రూపాయి స్మారక నాణెం జారీ చేసింది. ఏదిఏమైనప్పటికీ కోట్లాది ప్రజలు, చరిత్రలో అపూర్వమైన విధంగా, ఒక త్రాటిపై నిలచి, ఏకకంఠంతో స్వాతంత్ర్యమే ఏకైక లక్ష్యమని ప్రకటించడమే స్వాతంత్ర్య సాధనకు ముఖ్యకారణమని విస్మరించరాదు.


# ఆదివాసీ తెగల హక్కులు కాపాడలేమా !



ఆధునిక జనజీవన స్రవంతికి బహు దూరంగా అడవుల్లో నివాసం ఉంటున్న ప్రజలను ఆదివాసులు లేదా స్వదేశీ తెగలు అని పిలుస్తారు. భారత రాజ్యాంగంలోని షెడ్యూల్ ప్రకారం దేశవ్యాప్తంగా 705 ఆదివాసీ తెగలు ఉన్నట్లు అధికారికంగా గుర్తించి వారిని షెడ్యూల్డ్ తెగల లేదా ఎస్‌టీ వర్గంగా తెలియజేశారు. వీటికి తోడుగా అనేక గుర్తింపు కొరవడిన జాతులను కూడా ఎస్టీ జాబితాలో చేర్చారు. భారతదేశంలో దాదాపు 104 మిలియన్ల స్వదేశీ ప్రజలు లేదా గిరిజన ఆదివాసీలు ఉన్నారని, దేశ జనాభాలో వీరి సంఖ్య 9 శాతం ఉందని అంచనా వేశారు. మన దేశంలో ఈశాన్య రాష్ట్రాలు, రాజస్థాన్ నుంచి పశ్చిమ బెంగాల్ వరకు విస్తరించి అధిక సంఖ్యలో జీవిస్తున్నారు. ఇలాంటి స్వదేశీ తెగలు నేటికీ డిజిటల్ వెలుగులకు దూరంగా దుర్భర బతుకులను గడుతుపున్నారు. వీరికి విద్య, క్రీడలు, ఆరోగ్యం, సంస్కృతులు, హక్కులు, జీవనశైలి, పర్యావరణం, ఆర్థికాభివృద్ధి, సామాజిక చేతన లాంటివి అందించాల్సిన బాధ్యత మన ప్రభుత్వాలదని తెలుసుకోవాలి. ఆదివాసీల భాషలు, మత విశ్వాసాలు, పండుగలు, ఆహార అలవాట్లు, నృత్యాలు, సంగీతం, పితృస్వామ్య రీతులు లాంటి విలక్షణతలే మన దేశ అపురూప ఆస్తులుగా కాపాడుకోవలసిన అవసరం ఏర్పడింది. ప్రపంచ ఆదివాసీల్లో 70 శాతం వరకు ఆసియా, పసిపిక్ ప్రాంతాల్లో, 16.3 శాతం ఆఫ్రికాలో, 11.5 శాతం లాటిన్ అమెరికా/కరేబియన్ ప్రాంతాల్లో, 1.6 శాతం ఉత్తర అమెరికాలో, 0.1 శాతం యూరప్‌లో ఉన్నారని గణాంకాలు తెలుపుతున్నారు. 1994లో ఐరాస ఏకగ్రీవ తీర్మానం ప్రకారం ప్రతి ఏట 09 ఆగష్టు రోజున ఐరాస సభ్య దేశాలు "ప్రపంచ ఆదివాసీ/స్వదేశీ తెగల అంతర్జాతీయ దినం(ఇంటర్నేషనల్ డే ఆఫ్ ది వరల్డ్స్ ఇండిజీనస్ పీపుల్)" పాటించడం కొనసాగుతున్నది. ఆదివాసీ దినం – 2025 ఇతివృత్తంగా "స్వదేశీ జాతులు– ఏఐ : హక్కుల రక్షణ, భవిష్యత్తు నిర్మాణం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. ఆదివాసీ జనుల హక్కులను కాపాడడం, వారి ఆర్థికాభివృద్ధికి బాటలు వేయడం, వారి జీవితాల్లో డిజిటల్ వెలుగులు చూడడం లాంటి లక్ష్యాలను సుసాధ్యం చేయడానికి ఈ వేదికలను ఉపయోగిస్తారు. స్వదేశీ లేదా ఆదివాసీ తెగల మానవ హక్కులు, భాష, యాస, ఆచారాలు, కళలు, జీవనశైలి, సంస్కృతులను కాపాడడానికి సంబంధించిన అంశాలను ఈ వేదికగా చర్చిస్తారు. వీటిని దృష్టిలో పెట్టుకొని ఐరాస 1995 – 2004, 2005 – 14 దశాబ్దాలను "అంతర్జాతీయ ఆదివాసీ తెగల దశాబ్దాలు"గా ప్రకటించడం జరిగింది. ఇదే క్రమంలో 2019 ఏడాదిని "అంతర్జాతీయ స్వదేశీ తెగల సంవత్సరం"గా కూడా ప్రకటించిన విషయం మనకు తెలుసు. ప్రపంచవ్యాప్తంగా 90 దేశాల్లో 370 మిలియన్ల ఆదివాసీలు లేదా స్వదేశీ జాతి జనులు ఉన్నట్లు అధ్యయనాలను స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచ ఆదివాసీ ప్రజల్లో దాదాపు 15 శాతం వరకు కడు పేదరికంలో ఉన్నట్లు తెలుస్తున్నది. విశ్వవ్యాప్తంగా 5,000 వరకు ఆదివాసీ తెగలు, 7,000ల వరకు భాషలు ఉన్నప్పటికీ వీరు మాట్లాడే అనేక భాషలు అంతరించే ప్రమాదంలో ఉన్నాయి. కేవలం అమెజాన్ నదీ పరివాహక ప్రాంతంలో 400 వరకు ఆదివాసీ తెగలు ఉన్నట్లు, స్వదేశీ జాతుల అదుపులో దాదాపు 22 శాతం భూమి ఉన్నట్లు, వీరిలో 80 శాతం వరకు జీవ–సాంస్కృతిక వైవిధ్యం ఉన్నట్లు గమనించారు. ధరణిపై తాము జీవిస్తున్నామని అమాయకంగా అభిప్రాయపడే ఆదివాసులు ఒక వైపు ధరణి తమదే అంటూ విర్రవీగే ఆధునిక డిజిటల్ నరుడు మరో వైపు ఉండడం గమనిస్తున్నాం. భారత దేశానికి చెందిన అతి పెద్ద స్వదేశీ ఆదివాసీ తెగగా 12 మిలియన్ల జనాభాతో 'గుండు' తెగను (ఎంపీ, కర్నాటక, ఆంధ్ర, తెలంగాణ, ఒడిసా) పలు రాష్ట్రాల్లో గుర్తించారు. వీరు గుడిసెల్లో అతి సాధారణ జీవితాలను గడుపుతారు. మట్టి పాత్రలు, విలక్షణ జీవనశైలి, పలు భాషలు, సంస్కృతులను కలిగి ఉంటారు. వీరు కేశ్లాపూర్ జాతరను ఘనంగా నిర్వహించుతుంటారు. ఎంపీ, గుజరాత్, మహారాష్ట్ర, త్రిపుర ప్రాంతాల్లో 'భీల్ ఆదివాసీ తెగ"కనిపిస్తుంది. ఇతర రాష్ట్రాల్లో సంథల్ ఆదివాసీ, గ్రేట్ అండమాన్, ఖాసీ, గరో, అంగామీ, ముండా, భూటియా, చెంచులు, కొడవ, టోటో , త్రులాస్, నైషీ, బోడో, వర్లీ, టోడా, కురుంబన్, సోలిగా, సిద్ధీస్ లాంటి అనేక ప్రధాన తెగలు ఉన్నాయి. ఆధునికత వైపుకు అడుగిడుతున్న ప్రపంచ దేశాలు తమ తమ ప్రాంతాల ఆదివాసీ తెగలు, స్వదేశీ జాతులకు గొడుగులు పడుతూ, వారి సమగ్రాభివృద్ధికి బాటలు వేయాలి. ఆదివాసీల అందమైన ఆచార సాంప్రదాయాలను కాపాడుతూ, రేపటి అభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని కోరుకుందాం. పేదరికం లేని అటవీ జాతులను నిర్మిద్దాం.

# అధిక సుంకాలతో వృద్ధికి దెబ్బ!

భారత ఉత్పత్తులపై అమెరికా ప్రకటించిన అధిక సుంకాలు మన ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. యుఎస్ సుంకాలతో భారత ఆర్థిక వ్యవస్థ తన వృద్ధి రేటులో 50 బేసిస్ పాయింట్ల (0.5 శాతం) తగ్గుదలను చవి చూడనుందన్నారు. అయితే.. భారత్ ఈ తగ్గుదలను ఒక సంవత్సరం వరకు మాత్రమే తట్టుకోగల సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. ఇది ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం కొనసాగితే ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ఫైనాన్సియల్ ఎక్స్‌ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సుబ్బారావు అన్నారు. "భారత ఆర్థిక వ్యవస్థ బలమైన పునాదులపై ఉంది. 50 బేసిస్ పాయింట్ల వృద్ధి తగ్గుదలను ఒక సంవత్సరం పాటు తట్టుకోగలదు. కానీ అది ఎక్కువ కాలం కొనసాగితే ముఖ్యంగా ఎగుమతులు, ద్రవ్యోల్బణం, విదేశీ మారక ద్రవ్యం స్థిరత్వంపై ఒత్తిడి పెరుగుతుంది." అని సుబ్బారావు అన్నారు. ప్రస్తుతం భారత్ 7 శాతం మేర వృద్ధిని నమోదు చేస్తోందని సుబ్బారావు తెలిపారు. ట్రంప్ విధించిన అధిక సుంకాలు, అంతర్జాతీయ వాణిజ్య ఆందోళనలు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు భారత వృద్ధిని ప్రభావితం చేసే అవకాశం



ఉందన్నారు. యుఎస్ అధిక సుంకాలు ఎగుమతి ఆదాయాన్ని తగ్గించి, ద్రవ్యోల్బణాన్ని పెంచే అవకాశం ఉందన్నారు. అయితే.. ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాలు ఈ టారిఫ్‌ల నుంచి మినహాయింపు ఉండటం.. భారత్‌కు కొంత ఊరటనిస్తుందన్నారు. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి భారత్ కొత్త వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవాలని సూచించారు. దేశీయ తయారీని ప్రోత్సహించాలని, ఇతర ఇంధన మార్కెట్లను అన్వేషించాలని సుబ్బారావు సూచించారు. ఆసియా, ఆఫ్రికా, యూరోపియన్ దేశాలతో కొత్త వాణిజ్య ఒప్పందాలపై దృష్టి పెట్టాలన్నారు.

# పుస్తక పఠనమే మధో వికాస సాధనం

పుస్తకం విజ్ఞాన భాండాగారం. పుస్తకం హస్తభూషనమే కాదు మస్తిష్క వికాస సాధనం. సరస్వతి కొలువైన దేవాలయం గ్రంథాలయమే. విజ్ఞాన సమపార్జనకు మూల సూత్రం పుస్తక పఠనం. జ్ఞాన వితరణ మాద్యమం పుస్తకమే. పుస్తకాన్ని నమ్మిన వాడు మహాజ్ఞాని అవుతాడు. పుస్తకాన్ని, గ్రంధాలయాన్ని వ్యతిరేకించిన వాడు అపర అజ్ఞాని. ఒక పుస్తకం వేల మెదళ్లను వెలిగించే జ్ఞానదీపం. పుస్తకాలు కొలువుదీరి సరస్వతీ నిలయాలు గ్రంథాలయం మాత్రమే. గ్రంధాలయ దర్శనంతో మనో విస్తృతి విస్తరిస్తుంది. పుస్తక పఠన ప్రాధాన్యాన్ని గుర్తించిన ప్రతి ఏట 09 ఆగష్టు నుంచి ప్రపంచవ్యాప్తంగా "జాతీయ పుస్తక ప్రియుల దినోత్సవం (నేషనల్ బుక్ లవర్స్ డే)"ను నిర్వహించుట ఆనవాయితీగా మారింది. జాతీయ పుస్తక ప్రియుల దినోత్సవం–2025 ఇతివృత్తంగా "మీ మార్గంలో చదవండి (రీడ్ యువర్ వే)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. డిజిటల్ అంతర్జాల వలలో విశ్వమే కుగ్రామం అయ్యింది. అరచేతిలో స్మార్ట్ వైకుంఠం తిష్ట వేసింది. గూగులమ్మ ఒడిలో పుస్తకాలు దాక్కుంటున్నాయి. బుక్ కల్చర్ మాయమై లుక్ కల్చర్ ప్రత్యక్షం అవుతున్నది. గ్రంథాలయాలు అనాథలు అయిపోతున్నాయి. పుస్తకాలు నిరాదరణతో చిన్నబోతున్నాయి. చందమామ కథలు, బాలమిత్ర చతురతలు అంతరించాయి. బామ్మ ఒడికి దూరమై గూగులమ్మ పంచన చేరుతున్నారు యువత. పిల్లలతో పాటు పెద్దలు సహితం పుస్తకపఠనాన్ని త్యాగం చేసి చరవాణి/ల్యాప్‌టాప్/ట్యాబ్‌లతో స్నేహం చేస్తున్న విచిత్ర ఏఐ యుగం నడుస్తున్నది. విశ్వ మానవాళిని పుస్చక పఠనం వైపు ఆకర్షించడానికి, గ్రంధాలయాల ప్రాధాన్యాలను ఏకరువు పెట్టడానికి జాతీయ పుస్తక ప్రియుల దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించడం సముచితంగా ఉన్నది. ఈ దినోత్సవంలో భాగంగా పుస్తక ప్రియులను సన్మానించడం, పుస్తక పఠన ప్రయోజనాలు, రచయితలను గుర్తించడం, పుస్తక పఠనాన్ని నమ్మి ఉన్నత స్థితులకు ఎదిగిన మేధావులను సన్మానించుకోవడం, పుస్తక పఠనమే ప్రధాన అంశంగా విద్యాలయాల్లో పోటీలను నిర్వహించడం, పుస్తకాల విక్రయశాలల సందర్శన, పుస్తక ప్రదర్శనల నిర్వహణ, పుస్తకాలు కొని వ్యక్తిగత లైబ్రరీలను నెలకొల్పడం, పిల్లలచేత నీతి కథల పుస్తకాలను చదివించడం, పఠనాసక్తి కలిగిన యువతకు ప్రోత్సాహకాలు బహిష్కరించడం లాంటి పలు కార్యక్రమాలను ఈ దినోత్సవ వేదికగా నిర్వహించవచ్చు. ఒకసారి పుస్తక పఠన సాగర ఈతను ప్రారంభిస్తే, విషయ పరిజ్ఞాన తీరాలకు చేరుతూ విజేతలుగా నిలవడానికి ప్రయత్నించాలి. పాఠ్యాంశాలతో పాటు జనరల్ నాలెడ్జ్ పెంచగల ఇతర పుస్తకాలు, మ్యాగజీన్సు, పత్రికలు నిత్యం చదవడం అలవాటు చేసుకోవాలి. పుస్తకాన్ని చదివిన వారిని జ్ఞాన సరస్వతి దీవిస్తూ, ఉజ్వల భవిష్యత్తు, సమాజ గుర్తింపులను అందజేస్తుంది. పుస్క పఠన అభిరుచితో ఓపిక, జ్ఞాన సంపన్నత, ఏకాగ్రత, విద్యావంతులుగా ఎదగడం, మేధో వికాసం ఫలించడం సహజంగానే జరుగుతుంది. పుస్తక పఠనం మెదడుకు వ్యాయామంగా పని చేసి చురుకుగా మార్చుతుంది. పుస్తక ఫలవంతమైన ఓ ఉత్సవంగా వర్ధిల్లుతుంది. పఠనం భారం కాదు, పరమానంద భరితం. పుస్తకాలను ప్రేమించిన వారిని ప్రపంచం అక్కున చేర్చుకుంటుంది. పుసేతక పఠనాన్ని బాల్యం నుంచే అలవాటు చేయాలని తల్లితండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించాలి. కత్తిని పదును చేయడానికి ఆకురాయి కావాలి. మెదడు చురుకుదనం పెంచడానికి పుస్తక పఠనం తోడవ్వాలి. పుస్తక పఠనంతో విషయ పరిజ్ఞానం, పారిభాషిక పదకోశం, ఆత్మవిశ్వాసం, లోకజ్ఞానం, శాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్య వికాసనం, జనరల్ నాలెడ్జ్, ఆకర్షనీయ వేతనం, సమాజంలో ఉన్నత స్థానం, కుటుంబ సంక్షేమం, వ్యక్తిత్వ అభివృద్ధి, పేరు ప్రఖ్యాతులు అప్రయత్నంగా, సులభంగా పెరుగుతాయి.నేటి ఆధునిక యువత గ్రంధాలయ దర్శనం చేస్తూ పుస్తకాల పఠన ప్రపంచంలో మునిగి, జ్ఞాన సాగరం ఈది, ఎవరెస్టు శిఖరమంత ఎదిగి, రేపటి విజ్ఞాన వివేకవంతుల సమాజ స్థాపనకు బాటలు వేసి భవిష్యత్తుకు బాధ్యత కలిగిన విజ్ఞానవంతులను దేశానికి అందజేద్దాం, పుస్తకాన్ని నిత్య నేస్తంగా అక్కున చేర్చుకుందాం.

# బిపి మండల్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న వి.జగదీశ్వర్ గౌడ్..

**తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యం లో బీపీ మండల్ (బిందేశ్వర ప్రసాద్ మండల్) జయంతి ఉత్సవాలు**

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :.**బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిసి ల ఆరాధ్య దైవం బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జయంతిని పురస్కరించుకొని వారోత్సవాలు తేదీ 7 ఆగస్టు నుండి 25 ఆగస్టు వరకు జయంతి వేడుకలు బీసీ ఐక్య వేదిక నిర్వహిస్తుంది. విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో బిసి కమిషన్ బిపి మండల్ చైర్మన్ ఆధ్వర్యంలో భారతదేశ వ్యాప్తంగా తిరిగి బీసీలకున్న సమస్యలు,కష్టాలను పేదరికాన్ని దృష్టిలో ఉంచుకొని 42 సిఫార్సులను ప్రభుత్వానికి అందజేయడం జరిగింది. అందులో కేవలం కొన్ని సిఫార్సులను మాత్రమే అమలు చేయడం జరిగింది. మండల్ జయంతి వారోత్సవాలలో భాగంగా శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ బీసీ ప్రముఖ నాయకుడు కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ముఖ్యంగా ఈ సందర్భంలో బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారమే ముఖ్యమని పేదరికం దూరమవ్వటానికి అధికారమే అవసరమని బీపీ మండల్ గారి 42 సిఫార్సులను అమలు పరచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కోరడం జరిగింది. బిసి కులాలు, కుల సంఘాలు బీసీలందరు ఏకమై మన సమస్యలను తీర్చుకోవడానికి పేదరికాన్ని నిర్మూలించడానికి అదేవిధంగా విద్య వైద్యం ఉపాధి ఉద్యోగం మరెన్నో మరెన్నో .. ప్రజల జీవన విధానంలో పేదరికము, ఆత్మహత్యలు ఆకలి చావులు లేని రాజ్యం తీసుకొని రావటానికి ఎస్సీ ఎస్టీ బీసీలను కలుపుకొని బహుజన రాజ్యమును స్థాపిద్దామని అధికారం గెలుచుకుందామని దానికి అందరూ సహకరించాలని బీసీలు ఏ పార్టీలో ఉన్న బీసీల ఉద్యమాన్ని గుర్తించి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ముఖ్య నాయకులు కూడా సహాయ సహకారాలు అందించాలని జగదీశ్వర్ గౌడ్ ని కోరడం జరిగింది. అదేవిధంగా ప్రజలందరూ పోరాటం చేసి ఏకమై ఐకమత్యంతో అధికారం సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని ఇందుకు బీసీలందరూ పాల్గొని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలను కలుపుకొని మన సమస్యలను దూరం చేసుకుందామని తెలియజేయడం జరిగింది. శేరిలింగంపల్లి నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ కు విన్నవిస్తూ బీసీ పోరాటంలో మీరు కాంగ్రెస్ పార్టీలో ఉన్న బి.సి ఉద్యమం కు సహకరించి సహాయ పడాలని కోరడం జరిగింది. బీపీ మండల్ జయంతి వారోత్సవాలు పురస్కరించుకొని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తన సందేశంలో నిన్ననే ఢిల్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని పేదరిక నిర్మూలనలో భాగంగా బీసీలకు న్యాయం చేద్దామని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడం జరిగింది అనేకమంది కాంగ్రెస్ ఎంపీలు నాయకులు అందరూ పాల్గొని బీసీలకు మద్దతుగా నిలబడి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి బిసి ధర్నాలో పాల్గొని 42 శాతం రిజర్వేషన్ తప్పకుండా ఇస్తామని పేర్కొనడం జరిగింది. జగదీశ్వర్ గౌడ్ బీసీలు ఎక్కడ ఉద్యమం చేసిన నా సహాయ సహకారాలు ఎప్పటికీ మీ వెంట ఉంటాయని అదేవిధంగా మీరందరూ ఐకమత్యంతో ఏకంగా ఉండి పోరాటం చేయాలని బీసీలు ఎస్సీ ఎస్టీ మైనార్టీ



అందరిని కలుపుకొని పోవాలని ఐకమత్యంతో చేసిన ఉద్యమాలు అన్ని సక్సెస్ అవుతాయని తెలియజేసుకుంటూ ప్రజలు కూడా సహకరించాలని ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అందరూ బీసీ ఉద్యమానికి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. మండల్ వారోత్సవాల కార్యక్రమంలో కాంగ్రెస్ ఇంచార్జ్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో పాటు బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ శేరిలింగంపల్లి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ మియాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బి కృష్ణ సెక్రెటరీ, సీనియర్ పాత్రికేయులు బండి రామకృష్ణ గౌడ్, జర్నలిస్ట్ శ్రీనివాస్ గౌడ్, రామలింగ గౌడ్ గోపి నగర్ సైదులు, ఆర్టీసీ సురేష్ యాదవ్, పద్మశాలి సాగర్, మణికంఠ, ఎం ఐ జి సెక్రెటరీ శ్రీరాములు ప్రధానంగా మహిళా మణులు శేరిలింగంపల్లి నియోజకవర్గ కన్వీనర్ లలితా రాణి ఎంఐజి అధ్యక్షురాలు సంగమ్మ కొండాపూర్ డివిజన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి ఆర్గనైజ్ సెక్రెటరీ శ్రీలత సెక్రటరీ వాసుకి, మహిళలు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా పండగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు


చౌటుప్పల్.ఆగస్టు08.



**ప్రభాత సూర్య:** ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, సమాజ సేవకుడు, శుక్రవారం పండగ సాయన్న జయంతి పురస్కరించుకొని మున్సిపాలిటీ పరిధి తంగడపల్లిలో బీసీ పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపల్, మండల కన్వీనర్ గట్టు మొగలయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో పండగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ముదిరాజ్ యువకులతో ముదిరాజ్ యువకులతో కలిసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గట్టు మొగలయ్య ముదిరాజ్ మాట్లాడుతూ.. ఆయన జీవిత మార్గం అనునిత్యం ప్రజలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన బహుజన వీరుడు పండుగ సాయన్న త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం పండగ సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు.బీసీ పొలిటికల్ జేఏసీ ద్వారా మన ముదిరాజుల హక్కులను సాధించుటలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లమోని శ్రీశైలం ముదిరాజ్, అన్నమోని వెంకటేష్ ముదిరాజ్, నక్క శివకుమార్ ముదిరాజ్, బొల్లమోని మధు ముదిరాజ్, నక్క నాగరాజు ముదిరాజ్, గట్టు సాయి కుమార్ ముదిరాజ్, మహిళలు బొల్లమోని గంగమ్మ, నక్క లలిత, గట్టు లక్ష్మమ్మ, అన్నమోని కళమ్మ తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

**పెబ్బేరు ప్రభాత సూర్య** తెలంగాణ రాబిన్ హుడ్ ప్రజా వీరుడు పండుగల సాయన్న జయంతిని పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలను బానిసత్వం నుండి పెత్తందారీ వ్యవస్థ నుండి విముక్తి చేయడానికి ప్రజలందరి స్వేచ్ఛ,సమానత్వం, మహిళా సాధికారత, రైతు సంక్షేమం కోసం కులాల,మతాల మధ్య ఐక్యత కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు తెలంగాణ బందుక్ ప్రజా వీరుడు పండుగ సాయన్నని పొగిడారు కార్యక్రమంలో వనపర్తి జిల్లా మత్స్యకార సంఘం నెంబర్ సోప్పరి బీచుపల్లి,ఆంజనేయులు,చిన్న కురుమూర్తి,పెద్ద కురుమూర్తి,వెంకటయ్య,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతం

**పెబ్బేమేజర్ న్యూస్** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నూతనంగా ప్రతిష్ఠించిన శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారి సన్నిధానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతమహోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మొదటగా అమ్మవారికి అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వందలాదిమంది మహిళలే అమ్మవారి నామస్మరణ పలికిస్తూ, మంగళ హారతులతో ప్రత్యేక పూజలతో వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డే.ఈశ్వర్, అన్న ప్రసాద వితరణ



చైర్మన్ కర్నాటి శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు పున్న.శ్రీనివాసులు, వీరబొజ్జ చారి, కిషోర్, ప్రదీప్, మధు, బుజ్జి, వేణు, నారాయణ, గుర్రంగడ్డ బాలరాజు, పండ్ల రాజు, శాంతన్న,అనిల్, కళ్యాణ్, బాలగౌడ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాన్ గూటికి వర్మ నిజమెంత

**కాకినాడ :** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం అనగానే వెంటనే గుర్తుకు వచ్చేది ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఆ తరువాత అక్కడ టీడీపీ తరపున నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్న వర్మ. తన సీటు పవన్ కల్యాణ్ కోసం త్యాగం చేయడమే కాదు.. దగ్గరుండి పవన్ కల్యాణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు వర్మ చేసిన కృషిని ఎవ్వరూ కదనలేరు. ఎందుకంటే పిఠాపురం నియోజకవర్గం వర్మతో అంతలా అనుబంధం కలిగి ఉంటుంది.పిఠాపురానికి రెండు సార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన వర్మ ఒకసారి స్వంతంత్ర్య అభ్యర్థిగా మరోసారి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి భారీ మెజార్టీతో విజయం సాధించారు. అలాంటి వర్మపై పిఠాపురం నియోజకవర్గంలోనే కాదు కాకినాడ జిల్లా వ్యాప్తంగా సోషల్ మీడియాలో ఓ ప్రచారం జరుగుతోంది. ఆయన వైసీపీలోకి వెళ్తున్నారనే ప్రచారం జోరందుకుంది. కూటమిలో ప్రాధాన్యత ఇవ్వడం లేదనే అసంతృప్తితో వర్మ ఉన్నారని అందుకే పక్కచూపులు చూస్తున్నారని ఆ ప్రచారం సారాంశం.వర్మ టీడీపీకి వీరాభిమాని. చంద్రబాబు, లోకేష్ అంటే ఎంతో ఇష్టం. అలాంటి వర్మ పార్టీ మారడం అనేది ఫేక్ ప్రచారంగా చాలా మంది కొట్టిపారేస్తున్నారు. అయితే పవన్ కల్యాణ్‌ను గెలిపించడంలో వర్మ పాత్ర లేదని ఎవరూ కాదనలేని నిజం. ఆ తర్వాత కూటమి ఆయనకు ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఇవ్వడం లేదనే విమర్శ ఉంది. ఆయనకు ఇస్తామన్న ఎమ్మెల్సీ పదవి ఇంతవరకు చర్చకు రాలేదు. జనసేన నాయకులు ఆయనపై విమర్శలు చేయడం వంటి పరిణామాలు జరుగుతున్న ప్రచారం నిజమని నమ్మేవాళ్లు లేకపోలేదు.మాజీ ఎమ్మెల్యే, పిఠాపురం టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వర్మ వైసీపీలో చేరుతున్నారన్న ఆరోపణలు గందరగోళానికి తెరలేపాయి. నిజంగానే వర్మ టీడీపీను వదిలి వైసీపీలో చేరుతున్నారా.. అనే చర్చ కూడా పిఠాపురం నియోజకవర్గంలోనే కాదు మొత్తం కాకినాడ జిల్లాలో సాగుతోంది. మొన్నటి ఎన్నికల్లో వర్మను కూటమి ప్రభుత్వం ఉపయోగించుకుని కరివేపాకులా తీసేస్తుందని, ఇస్తానన్న ఎమ్మెల్సీ పదవిని కూడా ఇవ్వలేదని, జనసేన ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబు వ్యాఖ్యలు ఇలా వర్మను పూర్తిగా అసంతృప్తిలోకి నెట్టాయని అంటున్నారు. ఈ కారణంతోనే ఆయన టీడీపీకి రాజీనామా చేసి వైసీపీలో చేరుతున్నారని సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతోంది.వర్మపై కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పిఠాపురం టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. కావాలని ఆయన్ని రాజకీయంగా దెబ్బ తీసేందుకు ఇలాంటి ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారని అంటున్నారు. విమర్శలతో ఆగకుండా పిఠాపురం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో భారీగా తరలివచ్చిన వర్మ అభిమానులు, అనుచరులు సోషల్ మీడియా, యూట్యూబ్‌లో తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తులపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.వర్మ టిడిపికి రాజీనామా చేస్తున్నారని, వైసీపీలోకి చేరుతున్నారని వంటి కల్పిత వార్తలను ప్రచారం చేసి, ఆయన రాజకీయ భవిష్యత్తును దెబ్బతీసేలా తప్పుడు వార్తలను ఇటీవల ప్రచారం చేశారు. పిఠాపురం టిడిపి నాయకులు ఈ తప్పుడు వార్తలను తీవ్రంగా ఖండించారు.

## షర్మిళకు చెక్ ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్స్

**విజయవాడ :** ఏపీ పై కాంగ్రెస్ హై కమాండ్ దృష్టి పెట్టిందా? రాష్ట్రంలో పార్టీని గాడిలో పెట్టే ప్రయత్నం జరుగుతోందా? షర్మిలను ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని చావు దెబ్బ తీయాలని భావిస్తున్నారా? వైసీపీని బలహీనపరిచి ఆ స్థానంలోకి రావాలని కాంగ్రెస్ చూస్తోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఇకనుంచి సీనియర్ల సేవలను వినియోగించుకుని పార్టీని బలోపేతం చేయాలని వైసిపి హై కమాండ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే పార్టీకి ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్లు రావడంతో పాటు ఓ పాతికమంది సీనియర్లతో జంబో కమిటీని ఏర్పాటు చేశారు. షర్మిల సేవలను విస్తృతంగా వాడుకోవడం ద్వారా.. ఆమెను ఈ నాలుగేళ్ల పాటు ప్రజల్లో ఉంచడం ద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలన్న ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉంది. తద్వారా ఏపీలో కాంగ్రెస్ బలం పెంచాలని భావిస్తోంది.ఎన్నికలకు ముందు పిసిసి చీఫ్ గా బాధ్యతలు స్వీకరించారు షర్మిల. ఆమె సీనియర్లను కలుపుకొని వెళ్లడం లేదన్న విమర్శ ఉంది. అదే సమయంలో సీనియర్లు సైతం ఆమెకు సహకారం అందించడం లేదన్న ఆరోపణ కూడా ఉంది. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఏపీ విషయంలో ఒక నిర్ణయానికి వచ్చింది. పిసిసి చీఫ్ గా షర్మిలను కొనసాగిస్తూనే.. వర్కింగ్ ప్రెసిడెంట్గా కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం, మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీలను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు ఓ 25 మందితో కూడిన పొలిటికల్ అడ్వైజరీ కమిటీని కూడా నియమించింది కాంగ్రెస్. వారిని కలుపుకొని ముందుకెళ్లాలని పిసిసి చీఫ్ నకు ఆదేశించింది హై కమాండ్.కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీలో ఓ 25 మందికి చోటు దక్కింది. ఈ కమిటీకి చైర్మన్గా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మాణికం ఠాగూర్ ఉంటారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిల, పిసిసి మాజీ చీఫ్ రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, కేంద్ర మాజీ మంత్రులు పల్లంరాజు, చింతా మోహన్, జెడి శీలం, కిల్లి కృపారాణి వంటి వారికి చోటు కల్పించారు. వీరితో పాటు కేవీపీ రామచంద్రరావు, జిబి హర్ష కుమార్, తులసి రెడ్డి వంటి సీనియర్లు కూడా ఈ కమిటీలో ఉంటారు. షర్మిలను ముందు పెట్టి పార్టీని నడిపించే బాధ్యత వీరికి అప్పగించనున్నారు. ఇకనుంచి కాంగ్రెస్ పార్టీలో విధానపరమైన నిర్ణయాలు ఈ కమిటీ తీసుకొనుంది.షర్మిల నాయకత్వ బాధ్యతలు మారుస్తారని అంతా ప్రచారం నడిచింది. అయితే అందులో ఎంత మాత్రం నిజం లేదని తేలిపోయింది. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. అయితే ఆ పార్టీ నుంచి చాలామంది నేతలు బయటకు వెళ్లిపోయారు. అవకాశం లేని చాలామంది నేతలు అదే పార్టీలో కొనసాగుతున్నారు. వారంతా సైలెంట్ గా ఉన్నారు. అందుకే షర్మిల కు సహకారం అందించి పార్టీని బలోపేతం చేస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు.. ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ వైపు చూస్తారన్నది ఒక అంచనా.

## నులిపురుగులపై అవగాహన సదస్సు

**మద్దూర్ ఆగస్టు 8 ప్రభాతవార్త** నారాయణపేట జిల్లా మద్దూర్ పట్టణ కేంద్రంలో స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం రోజు ఎంపీడీవో రహిమతో దిన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈనెల 11వ తేదీ రోజు జరిగే ఈ కార్యక్రమం పై అంగన్వాడీ కార్యకర్తలు అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని డాక్టర్ శ్రీలత తెలిపారు. మండలంలో నులిపురుగుల సమస్య ఉన్నవారు ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ రమణ, హెల్త్ సూపర్వైజర్స్ తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు. ఒదర్భంగా వారు తెలియజేశారు.



## శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు



**చౌటుప్పల్. ఆగస్టు 8. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శ్రావణ శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాలను మహిళలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు ఒకరికొకరు వాయనాలను ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు గోశిక నరసింహ వెంకటలక్ష్మి దంపతులు, ప్రధాన కార్యదర్శి గోషిక భావన ఋషి దివ్య దంపతులు, ఉపాధ్యక్షులు గంజి వెంకటేశం, సహాయ కార్యదర్శి వనం హరికృష్ణ, సాంస్కృతిక కార్యదర్శి గోశిక పూర్ణచందర్, ధర్మకర్తలు గోషిక విఠలేశ్వర్, వనం ధనుంజయ, గోషిక బిక్షపతి, పిల్లలమర్రి జగత్తయ్య, గోశిక పురుషోత్తం,గోశిక భాస్కర్, ప్రధాన అర్చకులు గంజి నరసింహులు, అనంత రామకిరీటి, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కల్లూరి రామన్న జన్మదిన వేడుకలు



**రాజపేట, ఆగష్టు 08( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ ఆలేరు నియోజకవర్గ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆయురారోగ్యాలతో ఉండాలని లక్ష్మీ నరసింహ స్వామి వారిని కోరుకుంటున్నాం.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ,పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం, జలసాధన సమితి అధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్,రాష్ట్ర సర్పంచుల పోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి,మాజీ సర్పంచుల పోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య ,మాజీ సర్పంచ్ నాగిర్తి గోపాల్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ గంధ మల్ల సురేష్,కుర్రారం గ్రామ శాఖ అధ్యక్షులు రేకులపల్లి మల్లారెడ్డి, మండల సీనియర్ నాయకులు గోపగాని యాదగిరి గౌడ్, జూకంటి బాలస్వామి,నందా ఐలయ్య,మండల యువ నాయకులు గజ్జల రాజు,గొడుగు రాజు , ఎర్రగుంట కిషన్ కుమార్, గజం కర్ణాకర్, బొడ్డు భాస్కర్, రాగుల నవీన్, మేడి తరుణ్ తదితరులు పాల్గొన్నారు


## ఖమ్మం డిస్టిక్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

**ఖమ్మం ( సూర్య ప్రతినిధి )** స్వాతంత్ర దినోత్సవ సదర్భంగా జరిగిన క్రికెట్ పోటీలలొ వేల్పుల సురేష్ జట్టు పై కొప్పుల కృష్ణ జట్టు విజయం సాధించింది.రేగళ్ల రాకేష్ తనదైనా శైలిలో 7 సిక్స్ లు కొట్టి తన ప్రతిభ కనబరిచి మ్యాన్ అఫ్ ది సిరీస్ గెలుచుకొన్నాడు. క్రీడాకారులను ఉద్దేశించి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు మాట్లాడారు.ఈ కార్యక్రమం లో జనరల్ సెక్రటరీ గద్దల దిలీప్ కుమార్ స్పోర్ట్స్ సెక్రటరీ కే వి వి లక్ష్మి సీనియర్ జూనియర్ న్యాయవాదులు న్యాయవాద క్రీడాకారులు పాల్గొన్నారు.



## పెబ్బేరులో ప్రెస్ క్లబ్ పనులను పరిశీలన

టి యు డబల్ జే .రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్



**పెబ్బేరు ప్రభాత సూర్య** పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో నిర్మిస్తున్న నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణ పనులను టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ పనులను నాణ్యతగా ఉండేటట్లు పనులు చేపట్టాలని అన్నారు ప్రెస్ క్లబ్ భవనానికి నిర్మాణ నిధులను ఇంకా నిధులు కేటాయించి తొందరగా ప్రెస్ క్లబ్ భవనాన్ని పూర్తి చేయాలని అన్నారు ఎమ్మెల్యే మెగా రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా జిల్లాలోని అన్ని మండలాలలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి కృషి చేయాలని ఆయన కోరారు కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు మాధవరావు, ప్రధాన కార్యదర్శి రాజు, కోశాధికారి మన్యం, జాతీయ కౌన్సిల్ నెంబర్ శ్రీనివాసులు, రాము, నియోజకవర్గ అధ్యక్షుడు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బాల్ రాజు, ఉపాధ్యక్షుడు.సూర్యవంశం పరుశరాముడు.అతీఖ్ పాషా,నాగరాములు,బలపాల రమేష్, వెంకటేశ్వర గౌడ్, బాలరాజు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ చిలకరాజు లక్ష్మయ్యని పరామర్శించిన

మునుగోడు నియోజకవర్గం
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి
సంస్థాన్





**నారాయణపురం, ఆగస్టు 08( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రిటైర్డ్ ప్రిన్సిపాల్ చిలకరాజు లక్ష్మయ్య ఇటీవలే హాస్పిటల్ లో చేరిన విషయాని తెలుసుకొని వారిని పరామర్శించడానికి సర్వేల్ గ్రామం వారి ఇంటికి వచ్చి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించడం జరిగింది. అనంతరం అదే గ్రామానికి చెందిన మర్యల లింగయ్య సతీమణి కలమ్మ గత కొన్ని రోజుల క్రితం స్వర్గస్తులు కావడంతో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఆపద్బాంధవుడు అందరివాడు మంచికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి ఈ సందర్భంగా చలమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు నా ప్రాంత బిడ్డలకు ఏ చిన్న ఆపద వచ్చిన మీ.. చలమల్ల కృష్ణ రెడ్డి ఉన్నాడు అన్న విషయాన్ని మర్చిపోకూడదు అని తెలియజేయడం జరిగింది. నిను ఈ ప్రాంత బిడ్డగా నా ఉపిరి ఉన్నత వరకు మునుగోడు నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటా అని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ గాదరి శంకరయ్య, చలమల్ల యువసేన అధ్యక్షులు శ్రీరామోజు హరి కుమార్, సీనియర్ నాయకులు బోయ నర్సింహ , ఏళ్ళంకి నర్సింహ,ఎల్లంకి నరేష్, మాజీ ఉప సర్పంచ్ బుసా శ్రీనివాస్ గుప్తా, పగిళ్ల కృష్ణ, కట్టెల మల్లేష్, కట్టెల సత్తయ్య, కట్కురి వెంకటేష్, సీలివెరు బిక్షపతి, ఎస్.కె బాబా,యల్లంకి జంగయ్య, చిలువేరు శివలింగం తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పట్టణ కమిటీ సమావేశం

నల్గొండ ఆగస్టు 8




**ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం పట్టణ సహాయ కార్యదర్శి లెనిన్ అధ్యక్షతన నిర్వహించారు ఇట్టి సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి పాల్గొని మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీ ఆమోదించి కేంద్రానికి పంపితే ప్రధాని నరేంద్ర మోడీ అడ్డుపడుతున్నారని తమిళనాడుకు ఇచ్చిన విధంగా 9వ షెడ్యూల్లో చేర్చి కేంద్రం చిత్తశుద్ధితో వ్యవహరించాలని పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, ఒంటరి మహిళలకు పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎండి యూసుఫ్, పాండరయ్య, వీరయ్య, సుజాత, విజయ, కౌసల్య, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## మద్దూర్ లో ఘనంగా వరలక్ష్మి పూజ



**మద్దూర్ ఆగస్టు 8 ప్రభాతవార్త** నారాయణపేట జిల్లా మద్దూర్ పట్టణ కేంద్రంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజు వరలక్ష్మి వ్రతం పూజ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం దగ్గర ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి 11 రకాల వంటకాలతోని నైవేద్యం సమర్పించి. ఆడపడుచులకు మహిళలకు వాయినాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శోభారాణి, శైలజ, గాయత్రి, శివకుమారి కిరణ్, మీనా తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ తో శేరిలింగంపల్లి ముఖ్య నేతలతో సమావేశం...



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** నంది నగర్ లోని కేటీఆర్ నివాసం యందు గురువారం కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కెటిఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని నిర్వహించిన శేరిలింగంపల్లి ముఖ్యనాయకుల సమీక్షా సమావేశంలో మాధవరం కృష్ణారావు కల్వకుంట్ల తారక రామారావు దిశా నిర్దేశం చేయటం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ నుండి వెళ్లిన ఏ లీడర్ ని కూడా తిరిగి తీసుకోవడం లేదని తేల్చి చెప్పిన కేటీఆర్. ఈ సమావేశంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నాయకులు, మహిళనాయకులు , విద్యార్థి నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేలకోట్ల రూపాయల నిధులతో శేర్లింగంపల్లి నియోజకవర్గం ను అభివృద్ధి చేశామని ఇదే విషయాన్ని నేటికీ ప్రజలు గుర్తుపెట్టుకున్నారని ప్రజల్లో ఉంటూ చేసిన అభివృద్ధిని వివరిస్తూ వారికి ఏదైనా సమస్య ఉన్నా కూడా పరిష్కరించే దిశగా నాయకులు కార్యకర్తలు ముందుకు వెళ్లాలని. తిరిగి మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మళ్లీ పూర్వ వైభవం తీసుకొద్దామని పిలుపునిచ్చారు. కెసిఆర్ కేటీఆర్ అనే నినాదాలతో దద్దరిల్లిన సమావేశం. ఆగస్టు 24న ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం ను ఏర్పాటు చేస్తామని ఈ స

## వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు



**చౌటుప్పల్.ఆగస్టు 08. ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం మహిళా భక్తులచే సామూహిక వరలక్ష్మి వ్రతము, కుంకుమార్చనను వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో 400 మంది మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతమును వేద పండితులు సుధాకర్ శర్మ నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.... ఇంత పెద్ద ఎత్తున మహిళా భక్తులు దేవాలయానికి వచ్చి తమ సౌభాగ్యాన్ని కాపాడాలని భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన ప్రతి మహిళ కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నన్నారు.ఈ కార్యక్రమంలో సీతారామచంద్రస్వామి దేవాలయం కమిటీ ధర్మకర్తలు సభ్యులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, వరకాల వెన్నెల రవి గౌడ్, తూర్పుంటి నరసింహ, మహిళా భక్తులు చింతల విజయలక్ష్మి, చింతల కర్ణా, ఉప్పల కుసుమ, గుర్రం విమల వెంకటేశంలు పూజా సామాగ్రిని అందజేసినారు. మహిళా భక్తులకు వాటర్ బాటిల్స్ లను ట్రినిటీ విద్యాలయాల యజమాన్యం కే వి బి కృష్ణారావు డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ మంజుల అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు భక్తులు లత, దేవరపల్లి కర్ణ,నిర్మల, ఉప్పల దీపిక, కాసాని ఐలమ్మ,బద్దం స్వప్న, సాధన సింగిరెడ్డి,రజిత, విశ్వనాధుల ఝాన్సీ, బొబ్బిళ్ళ యశోద, వరగంటి మమత, బడుగు గౌరీశ్వరి, వీరమల్ల అశ్విని, చెరుకు జయలలిత, దాచేపల్లి లక్ష్మి,జెల్ల సుజాత, మన్నే శివరాణి, పెద్ది స్వాతి,సోమవారం లక్ష్మి, వనపర్తి పావని, భక్తుల లావణ్య,బాలగోని ప్రగతి, రాజపేట శ్రీలత, గంజి అనసూయ, స్వాతి, మరి దేవరాయ,అర్చకులు రోహిత్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బడుగు లక్ష్మయ్య జన్మదిన వేడుకలు




**చౌటుప్పల్.ఆగస్టు 8.ప్రభాత సూర్య:** తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గ మాజీ కోఆర్డినేటర్ చౌటుప్పల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య జన్మదిన వేడుకలను శుక్రవారం చౌటుప్పల్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.టిడిపి నాయకులు కేక్ కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బడుగు లక్ష్మయ్య సేవచేయడం తన పూర్వజన్మ సుకృతం అని అన్నారు. తెలుగుదేశం పార్టీ కోసం ఊపిరి ఉన్నంతవరకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.నా జన్మదినమున నాకు శుభాకాంక్షలు తెలియజేసిన మునుగోడు నియోజకవర్గ టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలం పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, చౌటుప్పల పట్టణ మున్సిపల్ అధ్యక్షుడు సుంకర జంగయ్య గౌడ్, చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి వర్గాల వెంకటేష్ గౌడ్, పార్టీ సీ నియర్ నాయకులు యాట వెంకటేశం, మండల అధికార ప్రతినిధి పాశం రఘుపతి, మండల కార్య నిర్వాహ కార్యదర్శి తడక కోటేష్, పట్టణ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి చిలువేరు రాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు గోవిందా చారి, మండల రైతు సెల్ అధ్యక్షులు ముత్యాల పాపిరెడ్డి, మండల ప్రచార కార్యదర్శి గోకినేని కృష్ణ తేజ, మండల కార్యవర్గ సభ్యులు చెరుకు అశోక్ గౌడ్, గ్రామ శాఖల అధ్యక్షులు సింగిరెడ్డి సురేందర్ రెడ్డి,గుర్రం నరసింహ,అంతటి కిష్టయ్య, దోర్నాల నరేందర్, సంజయ్ బాబు, మునుగోడు టిడిపి మండల అధ్యక్షులు వీరమల్ల అశోక్ గౌడ్, బొడ్డు పెల్లి సత్తయ్య, మునుగోడు గ్రామ శాఖ అధ్యక్షులు సైదులు, మునుగోడు మండల కోశాధికారి పందుల నరసింహ పాల్గొన్నారు.

## అర్హులైన వారందరూ కళ్యాణ లక్ష్మీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కుత్బుల్లాపూర్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 08 (ప్రభాత సూర్య) :** అర్హులైన ప్రతి ఒక్కరూ కల్యాణ లక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ శ్రీ రామ్ నగర్ పరిధిలోని బేకారి గడ్డ వాసులు మధుపతి ప్రభు లింగం కుమార్తె మధుపతి సంగీత కి రూ. 1,00116/- ల కల్యాణ లక్ష్మి చెక్కును నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గఫ్ఫార్, ఖలీమ్, అసిఫ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నాం

## చందన పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు



**చౌటుప్పల్.ఆగస్టు 08. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండలంలోని చందన పాఠశాలలో ముందస్తు రక్షణ బంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బాలికలు బాలురకు రాఖీలు కట్టి "నీవు నాకు నేను నీకు రక్ష" అంటూ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రక్షాబంధన్ రాఖీలు కట్టుకోవడంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఆనందోత్సవంతో సంతోషం వ్యక్తపరిచారు. సందర్భంగా ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి మాట్లాడుతూ.. విద్యార్థులంతా సోదర భావంతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే స్వప్న, పద్మ, అర్చన, జగదీశ్వరి, కవిత, దీప, లావణ్య,ఉషా, తేజ, సంధ్యారాణి పాల్గొన్నారు.

## ఘనంగా నారాయణ స్కూల్ లో వరలక్ష్మీ వ్రతం

నల్గొండ ఆగస్టు 8



**ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కేంద్రంలోని హైదరాబాదు రోడ్డులో గల నారాయణ స్కూలులో శుక్రవారం వరలక్ష్మి పూజలో ప్రిన్సిపాల్ దివ్య రెడ్డి పాల్గొన్నారు. తధానంతరం మాట్లాడారు వరాలు ఇచ్చే తల్లిగా వరలక్ష్మీ అని ,ఈ పండగ హిందూ మతానికి చాలా పవిత్రమైనది, విశిష్టమైనది అమ్మవారిని పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద, భూమి,శిక్షణ , ప్రేమ , కీర్తి, శాంతి, సంతోషం,శక్తి లభిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు , విద్యార్థులు మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ట్రినిటీ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు



**చౌటుప్పల్.ఆగస్టు08. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని ట్రినిటీ పాఠశాలలో ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీలు తమ తోటి బాలురలకు రాఖీలు కట్టి " "నీవు నాకు నేను నీకు రక్ష" అంటూ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుకొని మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ... రాఖీ పౌర్ణమి అంటేనే అన్నాచెల్లెల ఆత్మీయ బంధం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రినీటి పాఠశాలల చైర్మన్ కె.వి.బి కృష్ణారావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## హైమాస్ లైట్లను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్



**మద్దూర్ ఆగస్టు 8 ప్రభాతవార్త** మద్దూర్ పట్టణ కేంద్రంలో చౌడేశ్వరి దేవి ఆలయం దగ్గర హైమాస్లైట్లను మద్దూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ప్రారంభించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ నరసింహ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి గల్లీలో హైమా స్లైట్లను మంజూరు చేయించారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ బుద్ధి బీములు, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, రైతుల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పండగల సాయన్న జయంతి



**మద్దూర్ ఆగస్టు 8 ప్రభాతవార్త** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజు పండగల సాయన్న జయంతిని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కుల సంఘ నాయకులు మాట్లాడుతూ నిరుపేదల కోసం అహర్నిశలు కృషి చేయడం జరిగిందని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో నెల్లి రాములు, వంచర్ల గోపాల్, పల్లె గడ్డ వెంకటేష్, కుక్కల శ్రీనివాస్, దాసరి చెన్నప్ప ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి.

కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్...



**మాదాపూర్ ప్రభాత సూర్య :** చందనగర్ సర్కిల్ మాదాపూర్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బందికి పారిశుధ్య సూపర్ వైజర్లతో కలిసి పీపీఈ కిట్ల ను పారిశుధ్య సిబ్బందికి అందచేసిన శేర్లింగంపల్లి నియోజవర్గం ఇంచార్జ్,కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్. మాట్లాడుతూ... పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు నిరంతరం పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివని, అన్నికాలాల్లో విధులను నిర్వహించే సందర్భంగా పారిశుధ్య సిబ్బంది పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికి అన్నివిధాలుగా ఉపయోగపడే విధంగా సబ్బులు, నూనె, శానిటైజర్, మాస్కులు, టోపీలు, గ్లౌజులు మొదలైన వస్తువులతో కూడిన వ్యక్తిగత రక్షణ పరికరాలతో కూడిన కిట్‌లను జీహెచ్ఎంసీ పారిశుధ్యసిబ్బందికి ఇచ్చేందుకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున వాటిని పారిశుద్ధ్య సిబ్బందికి పంపిణీ చేయడం జరిగినదని, సమయానుకూలంగా కిట్‌లోని రక్షణ వస్తువులను వాడుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలని కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డిప్యూటీ కమీషనర్ శశిరేఖ, ఏ.సీ.పీ. నాగి రెడ్డి, మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు నాగేష్ నాయక్, వైద్యాధికారి కే ఎస్ రవి ఎస్ ఎస్ శ్రీనివాస్ ఎస్ ఆర్ పీ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఎఫ్ ఏ ఎస్ అజహరుద్దీన్ సంతోష్ విజయ్ కుమార్ అంకయ్య బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అలీ బాబా నలభై దొంగలకు కేసీఆర్ కుటుంబానికి తేడా లేదు

కానీ వాళ్ళంతా ప్రతిప్రత లేరు అన్నట్టు మాట్లాడుతున్నారు

కేసీఆర్ కుటుంబం అవినీతికి ప్రొఫెసర్లు

ఖజానా దోచేయడం ఎలా అనే దాంట్లో ఎక్స్ పర్ట్ లు కేసీఆర్ కుటుంబ సభ్యులు

అడ్డంగా దోచి..నంగా నాచి మాటలు మాట్లాడుతున్నారు

దొంగలముటలోని సభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి మరీ సుద్దపూస మాటలు

కొత్త ప్రభాకర్ రెడ్డి నువ్వు నీ ఆస్తి పంచు.. మొగోడివ్ అనిపించుకో

దొంగలు మీరు.. నిందలు మాకా..?

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గ రెడ్డి




**హైదరాబాద్ :** రాష్ట్రాన్ని దొరికిందల్లా అంచనాలకు లేకుండా దోసేశారు కేసీఆర్ కుటుంబం అని,అలీ బాబా నలభై దొంగల కు కేసీఆర్ కుటుంబానికి తేడా లేదు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గ రెడ్డి విమర్శించారు.శుక్రవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లడుతు దొంగలముటలోని సభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి వాళ్ళంతా ప్రతిప్రత లేరు ప్రతిప్రత లేరు అన్నట్టు మరీ సుద్దపూస మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేసారు.. కేసీఆర్ కుటుంబం అవినీతికి ప్రొఫెసర్లని, అవినీతిని ఏలా చేయాలో నేర్పడం లో వారు దిట్ట అన్నారు. ఖజానా దోచేయడం ఎలా అనే దాంట్లో ఎక్స్ పర్ట్ లు కేసీఆర్ కుటుంబ సభ్యులుఅడ్డంగా దోచి..నంగా నాచి మాటలు మాట్లాడుతున్నారు దొంగలముటలోని సభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి మరీ సుద్దపూస మాటలు విని కార్యకర్తల మీటింగ్ లో ఎమోషన్ అయ్యా.. అది నా బలహీనత అని,కొత్త ప్రభాకర్ రెడ్డి..నా క్యారెక్టర్ ను అంచనా వేయలేవు,జగ్గారెడ్డి గురించి ఎవరిని అడిగినా చెప్తారు నా క్యారెక్టర్...నీ క్యారెక్టర్ కి తేడా చాలా ఉంది నీ దగ్గర ఉన్నంత ఆస్తి నాకు ఉంటే... రైతులకు పంచె వాణ్ణి అని అన్నారు.నా టైం బాగుంది వెయ్యి కోట్లు సంపాదించినా... జనం కి పంచుతానీవెంత...నీ జీవితం ఎంత.. నా వెంట్రుక కు కూడా పనికి రావు నువ్వు కొత్త ప్రభాకర్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో జగ్గారెడ్డి ఫైర్ ఐనారు.నీవెంత... నీ జీవితం ఎంత..?నా వెంట్రుక కు కూడా పనికి రావు నువ్వు.మంత్రులు ప్రజలకు ఏదైనా చేద్దాం అంటే డబ్బులు ఎక్కడ ఉన్నాయి...మొత్తం నాకేశారు..నాశనం చేశారుజగ్గారెడ్డి గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడు. గరిబుల చుట్టూ నేను తిరుగుత . ప్రభాకర్ రెడ్డి చుట్టూ ఎవరు తిరుగుతరు. కేసీఆర్ కి పైసలు ఇవ్వాలి... బి ఫార్మ్ తెచ్చుకోవాలి ప్యాకేజీ ఇవ్వాలి బీ ఫారం తెచ్చుకోవాలి నువ్వు నేను నీలాగా ప్యాకేజీ లీడర్ కాదు నీ తిరుగ బి ఫార్మ్ కొనుక్కొని వచ్చిన నాయకుణ్ణి కాదుఅలీబాబా 40 దొంగల్లో ప్రభాకర్ ఒకడుకాళేశ్వరం లక్ష కోట్లలో 30 శాతం వేసుకున్న.. 30 వేల కోట్లు తినేసి ఉంటారుహరీష్ రావు ప్రాజెక్టు దగ్గర అందుకే పడుకున్నాడుదమ్ముందా ప్రభాకర్ రెడ్డి సమాధానం చెప్పు అని అవాల్ విసిరారు. దొంగలు మీరు.. నిందలు మాకా..?ఫాల్త్ మాటలు మాట్లాడుతున్నావుమీ పార్టీ తిరుగ మాది ప్రైవేటు కంపెనీ అనుకున్నావా..?ఔటర్ లీజుకు ఇచ్చి అందులో కొడితివిఅప్పులు తెచ్చి... అప్పుల్లో కూడా కమిషన్ కూడా కొట్టేశారుఎవ్వడు అట్లా చేయడు...కానీ ఃఖీూ వాళ్లు చేశారుఇసుక మాఫియం..అడ్డగోలుగా సంపాదించారు. లిక్కర్...పెద్దమ్మ గుడి కమాన్ నుండి మొదలుపెడితే మాదాపూర్ దాకా రోడ్డుకు లెఫ్ట్.. రైట్ రాత్రి 2 గంటల వరకు లొల్లి. పబ్బు.. లిక్కర్ దందా నే . నేను పోలీసులను అడిగితే కేటీఆర్ బావమరిది....సంతోష్ లది అని చెప్పారు రోడ్డుకు లెఫ్ట్ కేటీఆర్ బామ్మర్ది .. రైట్ సంతోష్ సుట్టాలది దందా..? నువ్వు మొగోడివ్ ఐతే....దీనిపై మాట్లాడు . కేసీఆర్ నీ తిట్టాలని లేకుండే ఇవాళ . కానీ ప్రభాకర్ రెడ్డి నన్ను తిట్టి... కేసీఆర్ నీ తిట్టించావు.కేసీఆర్ కూతురు ది పెద్ద దుకాణం . డిల్లీ లో దుకాణం తెరిచింది . కేజ్రీవాల్ కథ ముగించేసింది . డాన్ ల కంపనీ అయ్యింది కేసీఆర్ కుటుంబం అంత కాంగ్రెస్ వాళ్ళు దోచుకోవడానికి ఏముంది... ఏం మిగిల్చిండు కేసీఆర్ఖా కబ్జా లో కేసీఆర్ కుటుంబం ఎక్స్ పర్ట్. చెరువులు కూడా మిగిల్చలేదు. రేవంత్ రెడ్డి నీ ఎంత సతాయించారు ఈ కొడుకులు . రేవంత్..జగ్గారెడ్డి ఇద్దరిని సతాయించారు కేసీఆర్ . మేము ఇద్దరం కేసీఆర్ కుటుంబానికి ...... కాబట్టు . రేవంత్ అలా చేస్తే హార్ట్ ఎటాక్ లు వస్తాయిరేవంత్ రెడ్డి బెడ్ రూం లకు జొరించారు పోలీసుల నీ ఇంట్లో పోలీసులు జొర్రితే ఎట్లా ఉండేది మీకు. కేసీఆర్ చేసిన దౌర్జన్యం లో రేవంత్ జీరో కూడా చేయడం లేదు . రేవంత్ మిమ్మల్ని కొడుతున్నాడా...తిడుతున్నాడా..? కొత్త ప్రభాకర్ రెడ్డి నువ్వు నీ ఆస్తి పంచు.. మొగోడివ్ అనిపించుకో నేను పంచడం లో మొగొన్ని కేసీఆర్ అరాచకాలు బయటా పెట్టాలని రేవంత్ ఆలోచన కాంగ్రెస్ లైన్ అది బీజేపీ వాళ్ళ మాటలు పట్టించుకోవద్దు . సమస్త మతాల కాపాడేది రాహుల్ గాంధీ కుటుంబం గాంధీ కుటుంబం నీ బీజేపీ వెంట పడుతూనే ఉంది కరెన్సీ మీద గాంధీ బొమ్మ లేకుండా చేయాలి అనేది బీజేపీ లైన్ బీజేపీ వాళ్ళది అంత బ్లాక్ మెయిల్ దందా ఎవడు ఎప్పుడూ దొరుకుతాడా అని చూస్తారు

# భవిష్యత్తులో రాష్ట్రంలో దేశంలో కెసిఆర్ కీలకపాత్ర పోషిస్తారు



**వనపర్తి :** అచ్చంపేట నియోజవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ విస్తృత సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ కె.సి.ఆర్ 25ఏండ్ల ప్రస్థానంలో ఎన్నో అవమానాలు,ఓడిదుడుకులు,రాజకీయ సంక్షోభాలు తట్టుకొని తెలంగాణ ప్రయోజనాలు కాపాడుతూ పార్టీని ఆకాశమంత ఎత్తులో నిలిపారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు ఓడిదుడుకులు ఉంటాయని అంతమాత్రానికి భయపడిపోయి పార్టీని వీడితే వారూ రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నట్లే అని స్పష్టం చేశారు. పార్టీని కాపాడేది కార్యకర్తలు మాత్రమే నాయకులు కాదని కార్యకర్తల బలమే పార్టీకి శ్రీరామరక్ష అని ఆయన అన్నారు. అచ్చంపేట నాయకులు,కార్యకర్తలు స్ఫూర్తిని చాటినారని స్వచ్ఛందంగా సమావేశం పెట్టుకొని ఎవ్వరు వెళ్ళినా మాకు కె.సి.ఆర్ నాయకత్వమే శిరోధార్యం అని చెప్పి నిలబడ్డారాని ప్రశంసించారు. త్వరలో మరిన్ని సమావేశాలు,శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేసి ఒక్కో మండలం ఒకరం ఇంచార్జ్ తీసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగిస్తామని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నమ్మి ప్రజలు మోసపోయారని రైతు భరోసా, రైతు రుణ మాఫీ,రైతుకూలీలకు రైతు భరోసా,అత్తకూడలకు 2500, పింఛన్లు 4000అంటే నమ్మి ఆశపడ్డారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కొత్తవి ఇచ్చేవి దేవుడు ఎరుగు ఉన్న సంక్షేమ పథకాలు తొలగించారని,600రోజులలో రైతులు 600మంది ఆత్మహత్యలు చేసుకున్నారని విమర్శించారు. కృష్ణా, గోదావరి నది జలాలు సముద్రములో వృథాగా పోతుంటే నిలువరించలేని రేవంత్ సర్కార్ సన్నాసి సర్కార్ అని ఘాటుగా విమర్శించారు. యూరియా కొరత,కరెంట్ కోత,కొనుగోలు కోతలతో రేవంత్ కోతల పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. ఒక్క నాయకుడు పోతే వందలాది నాయకులను తయారు చేసే సత్తా కె.సి.ఆర్ కి ఉందని,నాయకులు కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా పని చేయాలని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశములో మాజీ ఎమ్మెల్యే మర్రి.జనార్ధన్ రెడ్డి అధ్యక్షత వహించగా జిల్లా మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మద్దూరు మండలంలో జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మిక పర్యటన



**సిద్దిపేట :** మద్దూరు మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెంటెన్స్ రిజిస్టర్ వెరిఫై చేసి మెడికల్ ఆఫీసర్ డా. రజిత లీవ్ లెటర్ జిల్లా వైద్య శాఖ అధికారులకు పంపించి సెలవు తీసుకున్నట్లు తెలపగా డిప్యూటీ డి ఎం అండ్ ఎచ్ ఓ కీ ఫోన్ లో మాట్లాడి నిజనిర్ధారణ చేసి అనుమతి లేనిదే సెలవు మంజూరు చేయవద్దని ఆదేశించారు. ఓపి రిజిస్టర్ వెరిఫై చేస్తూ మెడికల్ ఆఫీసర్ మాత్రమే ఓ పి రిజిస్టర్ రాయాలని నర్సులు రాస్తూ మీరే మెడిసిన్ లు ఇవ్వకూడదని హేచ్చరించారు. ఆయుష్ డాక్టర్ నాజ్య తో మాట్లాడుతూ మండలంలో చేస్తున్న ఆక్టివిటీస్ గురించి అడిగారు. ల్యాబ్ గదినీ వెరిఫై చేస్తూ రోజు వారిగా ఎన్ని పరీక్షలు నిర్వహిస్తారనీ ఆరా తీశారు. స్టోర్ గదిలో పరిశీలిస్తూ పలు రకాల మెడిసిన్ లను చెక్ చేశారు కాలం చెల్లిన మెడిసిన్ లను వాడకూడదని ఎల్లప్పుడూ పరిశీలిస్తూ ఉండాలని ఆదేశించారు.మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు గ్రౌండింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 21 ఇండ్లు శాంక్షన్ కి 21 గ్రౌండింగ్ అయ్యాయని ఏం పి ఓ కలెక్టర్ కి తెలిపారు. నిర్మాణంలో ఉన్న చిలుక లక్ష్మి ఇంటిని పరిశీలిస్తూ ఇంజనీర్ అధికారులు బేస్ మెంట్ పూర్తయిన ఫోటోలు తీసుకున్న పేమెంట్ రాలేదని అడగ్గా ఏలాంటి సాంకేతిక సమస్యలు లేకుంటే అతి త్వరలో మీ అకౌంట్లో జమవుతాయని తెలిపారు. మోతే చంద్రమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తూ బేస్మెంట్ పూర్తి మొదటి విడత పేమెంట్ వచ్చినట్లు కలెక్టర్కు తెలిపారు. ఇంటి నిర్మాణం వేగంగా పూర్తి చేసి గృహప్రవేశం చేయాలని సూచించారు.మండలంలోని లద్నూరు గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనికి చేశారు. మధ్యాహ్నం 12:00 గంటలు అయిన కూడా పిఎచ్ సి లో డాక్టర్ సుదీర్ రాజు తప్ప డాక్టర్లు అర్జున్ రాజు, మహేందర్ లు గైర్హాజరు పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ కంటి వైద్య డాక్టర్ భాస్కర్ రెడ్డి రిజిస్టర్ లో సంతకం పెట్టి ఫీల్డ్ లో వెళ్లినట్లుగా తెలపగా ఫోన్ వీడియో కాల్ లో ఫీల్డ్ లో లేకుండా బయట ఉన్నట్లు గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఎం అండ్ ఎచ్ ఓ కీ ఫోన్ చేసి గైర్హాజరైనా డాక్టర్లు, కంటి డాక్టర్ పైన విచారణ జరిపి కఠిన యాక్షన్ తీసుకోవలసిందిగా అలాగే ఇద్దరు స్టాఫ్ నర్సు డిప్యూటేషన్ లు రద్దు చెయ్యాలని డిఎంఅండ్ఎచ్ఓ కీ ఫోన్ చేసి ఆదేశించారు. గ్రామస్తులు గ్రామంలో ఫైలేరియా బారిన పడిన వారి సంఖ్య పెరుగుతున్నందున ఫైలేరియా క్యాంపు నిర్వహించాలనీ కలెక్టర్ ని కోరగా వెంటనే స్పందించి ఫైలేరియా క్యాంపు తప్పనిసరిగా పెట్టిస్తానని పిహెచ్సిలో ఫైలేరియాకు సంబంధించి మందులు అందుబాటులో ఉంటాయని హామీ ఇచ్చారు. 24/7 అందుబాటులో ఉండాలని బయోమెట్రిక్ అటెండెన్స్ పెట్టాలని పలువురు గ్రామస్తులు కలెక్టర్ కి పిటిషన్ అందజేశారు. వైద్యం చేయడం లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని తప్పకుండా యాక్షన్ తీసుకుంటానని గ్రామస్తులకు కలెక్టర్ తెలిపారు. అలాగే పిఎచ్ సి లో మేజర్– మైనర్ రిపేర్లు వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.మద్దూరు మండలం తాసిల్దార్ కార్యాలయంలో భూభారతి అప్లికేషన్లో డిస్పోజల్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఏలాంటి కేసులు పెండింగ్లో ఉన్నాయో ఆన్లైన్లో పరిశీలించారు. డిస్పోజల్ ప్రక్రియ వేగంగా చేయాలని తాసిల్దార్ ను ఆదేశించారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ రహీమ్, ఏంపిఓ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు

## వంతెన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల :** మండలం సంగేమ్ ఏకిన్పూర్ గ్రామాల మధ్యలో వాగు పై గత ప్రభుత్వం వంతెన నిర్మాణం పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి నాసిరకం నిర్మాణానికి పూనుకుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆరోపించారు .. గతంలో అసంపూర్తి నిర్మాణం చేయడం సమీపంలోనే అశాస్త్రీయంగా చెక్ డ్యాములు నిర్మించడం వల్ల నిర్మాణం పూర్తికాకముందే పిల్లర్ కృంగిపోయిందని ఇకముందు ఇలాంటి వి జరగకుండా చూడాలని కృష్ణారావు అన్నారు.ఇలాంటి అవకతవకలు జరగకుండా ఉండాలని రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి కోసం కోటిన్నర రూపాయలు మంజూరు చేసిందని కృష్ణారావు అన్నారు.. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాదిరిగా కాకుండా నిజాయితీగా పని చేయాలని అధికారులను కోరారు..

## కోరుట్ల మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛత బంధన్ - స్వచ్ఛ రాఖీ

**కోరుట్ల:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు పట్టణంలో కల్లూరు రోడ్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు, మెప్మా సిబ్బంది తమ వంతు బాధ్యతగా పరిసర ప్రాంతాలలో ఉన్న దుకాణాలకు వెళ్లి దుకాణదారులకు రాఖీలు కట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని నిషేధించాలని, తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని వారికి అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ నిషేధిస్తామని వారిచే వాగ్దానాలు చేపించారు.ఈ సంధర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్, మేనేజర్ శ్రీనివాస్,డి.ఈ సురేష్, అకౌంటెంట్ ఆఫీసర్ శివ కుమార్ లకు స్వచ్ఛ రాఖీ కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కోరుట్ల మున్సిపల్ పరిధిలో పూర్తిస్థాయిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని నిషేధించాలన్నారు. ప్రతి ఒక్క దుకాణదారుడు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు.లేనిపక్షంలో అట్టి దుకాణం పై జరిమానాలు విధించబడతాయిని కమిషనర్ హెచ్చరించారు.

## అష్టలక్ష్మి దేవాలయంలో శ్రావణమాస వేడుకల్లో వరలక్ష్మి వ్రతాలు


**కోరుట్ల :** పట్టణంలోని ఆదర్శ నగర్ లోని శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రావణమాస వేడుకల్లో భాగంగా అమ్మవారికి వరలక్ష్మి వ్రతాలు ప్రత్యేక కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీ పెరుంబుదూరి శ్రీనివాసా చార్యలు మాట్లాడుతూ శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మి వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారం వరలక్ష్మి దేవత విష్ణు మూర్తి భార్య హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మి దేవిని కొలుస్తారు.. ఈ పూజలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు ఈ పండగను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారు ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మి పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు.. ముఖ్యంగా మంచి భర్త కుమారులు కలగాలని కూడా అమ్మాయిలు పూజిస్తారు ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద భూమి శిక్షణ ప్రేమ కీర్తి శాంతి సంతోషం శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం మిగిలిన లక్ష్మి పూజల కంటే వరలక్ష్మి పూజ శ్రేష్టమని శాస్త్ర వచనం శ్రీహరికి ఇష్టమైన పైగా విష్ణువు జన్మ నక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణమాసంలో ఈ వ్రతం చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయంటారు.. సర్వ మంగళ సంప్రాప్తి కోసం సకలాభీష్టాల కోసం నిత్య సుమంగళిగా తాము వర్ధిల్లాలని పుణ్యస్త్రీలు ఈ వ్రతం చేస్తారు.. అనంతరం ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రావణ మాస వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ సుభద్ర దంపతుల తోపాటు ఎలిశెట్టి భూమారెడ్డి, ముత్యాల గంగాధర్, చౌటుకురి అంజయ్య, పురుషోత్తం, కోటగిరి మహేష్ ,ఇల్లెందుల వెంకట్రాములు, వెంకటేశ్వరరావు, చిలుక గంగాధర్, భూమయ్య, చందు శ్రీనివాస్, శేఖర్, మనోహర్, సతీష్ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, శ్రీ పెరుంబుదూరి శ్రీనివాసా చార్య, భక్తులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సృష్టి కేసులో తీగ లాగితే డొంక కదులుతుంది!

**హైదరాబాద్ :** సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ కేసులో రోజుకో సంచలన విషయం వెలుగులోకి వస్తుంది, ఇప్పటికే ఈ కేసులో అరెస్టు అయిన వారి సంఖ్య 24 కు చేరింది, పోలీసులు దర్యా ప్తును మరింత ముమ్మరం చేశారు విచారణలో భాగంగా అక్రమాల సృష్టికి కారకురాలైన ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత నుంచి తాజాగా కీలక విషయాలు రాబట్టారు. వైద్య వర్గాల్లో సృష్టి, ఫెర్టిలిటీ కేసు మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు వేగం పెంచింది. తాజాగా ఈ కేసులో విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ కేజీహెచ్,కు చెందిన ఇద్దరు వైద్యులను గోపాలపురం పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మత్తు వైద్య విభాగాధిపతి డాక్టర్ వాసుపల్లి రవి కుమార్, ప్రసూతి విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉషాదేవి ఉన్నారు. ఇక వాసుపల్లి రవి కుమార్ మాజీ ఎమ్మెల్యే తమ్ముడు కావడంతో ఈ కేసులో మరో రాజకీయ కోణాన్ని తీసుక రాబోతుంది.ఇదివరకు ఇదే కేసులో అరెస్టయి, బెయిల్ పై విడుదలైన డాక్టర్ విద్యాలత కూడా కేజీహెచ్ పిల్లల విభాగంలో పనిచేశారు. ఈ వైద్యులు కేజీహెచ్‌లో విధులు నిర్వహిస్తూనే 'సృష్టి' ఫెర్టిలిటీ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించేవారని ఆరోపణలు ఉన్నాయి. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి ఈ అరెస్టులపై తనకు వివరాలు తెలియవని తెలిపారు. డాక్టర్ వాసుపల్లి రవి కుమార్ గత మూడు రోజులుగా సెలవులో ఉన్నట్లు సమాచారం.ఇక మరో వైపు, ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రతతో సంబంధాలు కలిగి ఉన్న ఇద్దరు వైద్యులు డాక్టర్ రమ్య, డాక్టర్ రవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఇప్పటివరకు ఈ కేసులో అరెస్ట్ అయిన వారి సంఖ్య 28కి చేరింది. దర్యాప్తులో బయటపడ్డ వివరాల ప్రకారం, సరోగసి పేరుతో డాక్టర్ నమ్రత ఇప్పటి వరకు సుమారు 50 మంది బాధితుల వద్ద నుంచి రూ.20 కోట్లకు పైగా వసూలు చేశారు. మరో కీలక నిందితురాలు సంతోషి ఏజెంట్ల ద్వారా 18 మంది శిశువులను సేకరించినట్లు తేలింది.ముఖ్యంగా గిరిజన మహిళలను ప్రలోభపెట్టి వారి నుంచి శిశువులను రూ.5 లక్షలకు కొనుగోలు చేసి, తమ క్లయింట్లకు ఒక్కో శిశువును రూ.50 లక్షలకు విక్రయించినట్లు వెల్లడైంది. మొత్తం 80 మంది పిల్లలను అమ్మిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో పోలీసులు డాక్టర్ నమ్రత బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేశారు. తల్లులను గుర్తించి శిశువులను తిరిగి వారికి అప్పగించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

## నిమిషాంబికా ఆలయంలో వరలక్ష్మి వ్రతాలు

**మేడ్చల్ :** బోడుప్పల్ నింషాంబిక దేవాలయంలో శ్రావణ శుక్రవారం విశేష పూజలు నిర్వహించి బంగారు వస్త్రంతో అమ్మవారిని అలంకరించామని ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ తెలిపారు. శ్రావణమాసం సందర్భంగా ప్రతి శుక్రవారం అమ్మవారికి పూజలు నిర్వహిస్తామని,ఇది మూడవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా విశేష పూజలు నిర్వహించామని తెలిపారు. వచ్చే శుక్రవారం 56 రకాల స్వీట్ తో మహా నైవేద్య కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.17 వ తేదీ లక్ష గాజుల పూజా కార్యక్రమం ఉంటుంది.చివరి శుక్రవారం 60 సంవత్సరాల ముత్తైదులకు సుమంగళి పూజ,సాయంత్రం మహా మంగళ హారతి కార్యక్రమం నిర్వహిస్తామని, భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులతో అష్ట ఐశ్వర్యాలు కలగాలని కోరారు. ప్రతి శుక్రవారం అన్న వితరణ కార్యక్రమం నిర్వహిస్తూ సుమారు 2000 మంది భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. మాతా నిమిషాంబిక అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరారు.



## ఆ టీమ్‌కు రామ్ చరణ్ స్పెషల్ విషెస్.. వైరలవుతోన్న పెద్ది షాట్!

ఏపీలో క్రికెట్ క్రీడా సమరానికి అంతా సిద్ధమైంది. ఇవాల్టి నుంచి ఏపీఎల్ టోర్నీ ప్రారంభం కానుంది. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ నేటి నుంచే క్రికెట్ ఫ్యాన్స్‌ను అలరించనుంది. ఈ సందర్భంగా మెగా హీరో ఆ టీమ్‌కు ప్రత్యేకంగా విషెస్ తెలిపారు. విజయవాడ సన్ షైనర్స్ టీమ్‌కు అల్ ది బెస్ట్ చెప్పారు. దీంతో పాటు పెద్ది మూవీలోని క్రికెట్ షాట్‌ను రీ క్రియేట్ చేసిన వీడియోను పంచుకున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరలవుతోంది. మైత్రి మూవీ మేకర్స్ యాజమాన్యంలో విజయవాడ సన్ షైనర్స్ టీమ్ లీగ్‌లో పాల్గొంటొంది. ఈ సీజన్‌లో మొత్తం ఏడు జట్లు ఆడనున్నాయి. మెగా హీరో రామ్ చరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సనా డైరెక్షన్‌లో నటిస్తున్నారు. వీరిద్దరి కాంబోలో వస్తోన్న చిత్రానికి పెద్ది అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. రూరల్ క్రికెట్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఇందులో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ సినిమాను సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ పతాకంపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కాగా.. ఈ ఏడాది ఏప్రిల్లో పెద్ది మూవీ గ్లింప్స్ విడుదల చేశారు. శ్రీరామనవమి సందర్భంగా విడుదల చేయగా.. రామ్ చరణ్ కొట్టిన క్రికెట్ షాట్ ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. క్రికెట్‌లో డిఫరెంట్ షాట్‌ను అభిమానులకు పరిచయం చేశారు. ఈ చిత్రంలో శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారు.




## ఓటీటీలోకి 'కొత్తపల్లిలో ఒకప్పుడు'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?

'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' లాంటి చిత్రాలతో సూపర్ హిట్‌లను అందుకున్న నిర్మాత ప్రవీణ పరుచూరి మెగాఫోన్ పట్టి దర్శకురాలిగా తెరకెక్కించిన చిత్రం 'కొత్తపల్లిలో ఒకప్పుడు' దగ్గుబాటి రానా ఈ సినిమాకు సమర్పకుడిగా వ్యవహరించగా.. పరచూరి విజయ్ ప్రవీణ ఆర్ట్స్ బ్యానర్‌పై గోపాలకృష్ణ పరుచూరి %ఉ% ప్రవీణ పరుచూరి నిర్మించారు. ఈ సినిమాతో మనోజ్ చంద్ర, మోనిక టి, ఉషా బోనెలను వంటి నూతన నటీనటులు వెండితెరకి పరిచయం అవ్వగా.. ఈ చిత్రం జూలై 18న ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో నడిచింది. అయితే ఈ చిత్రం తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక 'ఆహా' లో ఈ సినిమా ఆగస్టు 22 నుంచి విడుదల కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అది 1997 నాటి కొత్తపల్లి అనే మారుమూల గ్రామం కథ. ఊరి ప్రజలకు అప్పులిచ్చి, వడ్డీలతో పీడించేవాడు అప్పన్న (రవీంద్ర విజయ్). అతని దగ్గరే పనిచేసే రామకృష్ణ (మనోజ్ చంద్ర), ఆ ఊరి జమీందార్ రెడ్డి (బెనర్జీ) మనవరాలు సావిత్రి (మౌనిక) చిన్నతనం నుంచే ప్రేమిస్తాడు. అయితే, తన ప్రేమను ఆమెకు చెప్పే క్రమంలో అతనికి మరో అమ్మాయితో బలవంతంగా పెళ్లి ఫిక్స్ అవుతుంది. మరోవైపు, అప్పన్న ఆకస్మిక మరణం తర్వాత ఆ ఊరిలో ఎలాంటి మార్పులు చోటు చేసుకున్నాయి? రామకృష్ణ సావిత్రిని పెళ్లి చేసుకోవడానికి ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నాడు? అప్పన్న పట్ల ఆ ఊరి జనానికి ఉన్న భయం అపారమైన భక్తిగా ఎలా మారింది? అప్పన్నకు, రెడ్డికి మధ్య ఉన్న వైరం ఏమిటి? అసలు చివరికి రామకృష్ణ ఎవరిని పెళ్లి చేసుకున్నాడు? వంటి ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



## నాగశౌర్య సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ విడుదల

నాగశౌర్య హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'బ్యాడ్ బాయ్ కార్తీక్' నుంచి మొదటి సాంగ్ తాజాగా విడుదలైంది. ఇందులో హీరోయిన్‌గా 'విధి యాదవ్' కనిపించనుంది. దర్శకులు గౌతమ్ వాసుదేవ్ మీనన్, వైవీఎస్ చౌదరి, శ్రీను వైట్ల వద్ద దర్శకత్వం విభాగంలో పని చేసిన రామ్ దేశిన (రమేశ్) ఈ చిత్రం ద్వారా దర్శకునిగా పరిచయమవుతున్నారు. పలు విజయవంతమైన చిత్రాలకు సహ రచయితగా చేసిన రామ్ దేశిన అద్భుతమైన కథతో యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీతో రానున్నారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్‌పై శ్రీనివాసరావు చింతలపూడి ఈ సినిమా నిర్మిస్తున్నారు. రాజేంద్ర ప్రసాద్, సాయికుమార్, సముద్ర ఖని, మైమ్ గోపి తదితరులు ఇందులో నటిస్తున్నారు. తాజాగా విడుదలైన 'నా మావ పిల్లనిత్తానన్నాడే..' పాటను కాసర్ల శ్యామ్ రచించగా.. హరిప్రియ, కారుణ్య ఆలపించారు. హారిస్ జైరాజ్ సంగీతం అందించారు.



## 41 ఏళ్ల వయసులో ఇరగదీస్తోన్న హీరోయిన్

ఇప్పుడు ఓటీటీలో సత్తా చాటుతుంది ఓ 41 ఏళ్ల హీరోయిన్. థియేటర్లలో కాకుండా ఆమె నటించిన చిత్రాలు, వెబ్ సిరీస్ మొత్తం సూపర్ హిట్టయ్యాయి. ఇప్పుడు అందం, అభినయంతో ఓటీటీ ప్రపంచంలో తనకంటూ ఓ పేరు సంపాదించుకుంది. సేక్రెడ్ గేమ్స్, పార్చ్, క్రిమినల్ జస్టిస్ వంటి షోలతో ఆమె రికార్డ్స్ బద్దలుకొట్టింది. విభిన్నమైన కంటెంట్.. వైవిధ్యమైన పాత్రలతో నటిగా ప్రశంసలు అందుకుంటుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? ఆ హీరోయిన్ పేరు సుర్వీన్ చావ్లా. ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియోలో రాబోతున్న అంధేరా చిత్రంలో కనిపించనుంది. ఈ మూవీ ఆగస్ట్ 14 నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రీమియర్ కానుంది. రాఘవ్ దర్ దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో ప్రియా బాపట్, కరణవీర్ మల్హోత్రా , ప్రజక్తా కోలి ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. ఇందులో సుర్వీన్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. అంతకు ముందు నెట్ ఫ్లిక్స్ ఓటీటీలో స్ట్రీమింగ్ అయిన మాండ్లా మర్డర్స్ సిరీస్ లో అనన్య భరద్వాజ్ పాత్రలో అద్భుతమైన నటనతో కట్టిపడేసింది. ఈ సంవత్సరం, క్రిమినల్ జస్టిస్ సీజన్ 4 లో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంది. రానా నాయుడు సీజన్ 2 లోనూ నటించింది. గత కొన్ని సంవత్సరాలుగా ఆమె రంగ్‌బాజ్, సేక్రెడ్ గేమ్స్, పార్చ్ వంటి ఓటీటీ ప్రాజెక్టులలో కనిపించింది. ఇప్పుడు డిజిటల్ ప్రపంచంలో ఓటీటీలలో వచ్చే సినిమాలు, వెబ్ సిరీస్ లకు మరింత ఆదరణ లభిస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా సుర్వీన్ చావ్లా తన అందం, సహజమైన నటనతో కట్టిపడేస్తుంది. ఈ డిజిటల్ ప్రపంచంలో ఈ అమ్మడు తనకంటూ గుర్తింపు సంపాదించుకుంది.



## నాని 'ద ప్యారడైజ్' ఫస్ట్ లుక్ చూశారా?

సినిమా సినిమాకు వైవిధ్యం చూపిస్తున్న నాని.. ఇప్పుడు మరోసారి క్రేజీ పాత్రతో రాబోతున్నాడు. 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ప్రస్తుతం నాని 'ద ప్యారడైజ్' మూవీ చేస్తున్నాడు. ఇదివరకే ఈ చిత్రం నుంచి గ్లింప్స్ రిలీజైంది. కాకపోతే నాని ఫేస్ రివీల్ చేయలేదు. ఇప్పుడు పూర్తిగా ముఖాన్ని చూపిస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. అలానే పాత్ర పేరుని కూడా బయటపెట్టారు. ఫుల్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న 'ప్యారడైజ్'లో నాని.. రెండు జడలతో కనిపించబోతున్నాడు. ఈ పాత్రకు జడల్ అనే పేరు ఫిక్స్ చేశారు. ఈ క్రమంలోనే తాజాగా ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. వారం పది రోజుల క్రితమే దీన్ని సోషల్ మీడియాలో పంచుకోవాలనుకున్నారు. కానీ 'కింగ్డమ్' రిలీజ్, తర్వాత సినీ కార్మికుల సమ్మె కారణంగా వాయిదా పడింది. ఇప్పుడు ఎ?ట్టకేలకు షేర్ చేశారు. ఇందులో నాని సరసన కాయదు లోహర్ హీరోయిన్ అని రూమర్స్ వస్తున్నాయి. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. అలానే హిందీ నటుడు రాఘవ్ జుయెల్ విలన్ కాగా.. మోహన్ బాబు, బాబు మోహన్ ప్రతినాయక పాత్రల్లో కనిపించబోతున్నారని టాక్. అనిరుధ్ సంగీతమందిస్తున్నాడు. ఇప్పటికే గ్లింప్స్ కోసం ఇచ్చిన మ్యూజిక్ ఎంత వైరల్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వచ్చే ఏడాది మార్చి 26న మూవీ పాన్ ఇండియా వైడ్ థియేటర్లలోకి రానుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.